# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఆదివారం
15 అక్టోబర్ 2023




# మహిష మర్దనీ... జయ జయహే...

## ఛైర్మన్‌తో ముఖాముఖి



**రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఎండతీవ్రతతో జైల్లో డీహైడ్రేషన్కు గురయ్యారు. నాలుగు రోజులుగా ఎండతీవ్రత పెరగడంతో డీహైడ్రేషన్ బారినపడ్డారు. ఉక్కపోత విషయాన్ని జైలు వైద్యాధికారులకు తెలియజేశారు. అయనా చర్యలు శూన్యమనిపిస్తోంది. దీనిని ఎలా చూడాలి.**

**–రావూరి శ్రీనివాససరావు, విజయవాడ**

మీరన్నది నిజమే శ్రీనివాసరావుగారూ... ప్రస్తుతం రాజమండ్రిలో ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో గత నెల 9వ తేదీన చంద్రబాబును అరెస్ట్ చేసింది సీఐడీ. 35 రోజులుగా రాజమండ్రి జైలులోనే ఉన్నారు చంద్రబాబు. ఈ క్రమంలోనే ఆఈయన ఆరోగ్య స్థిఓ మార్పులు వచ్చి ఉండవచ్చుని ఆయనని పరిశీలించిన వైద్యాధికారులు కూడా చెపుతున్నారు. బైట నుంచి క్షన ఎంతముఖ్యమో. ఆయన ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద అంతే ఉందనటంలో సందేహం లేదు. ఇప్పటికే జైలులో జరుగుతున్న పరిస్థితులపై అక్కడి వాతావరణంపై బాబుతో ములాఖత్ అయిన ఆతని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాయామం ఆతని ఆర్యోన్ని పరిరక్షిస్తోందని చెప్పక తప్పదు. ధ్యనం ఆయన స్థిమితను తెలియజేస్తోంది. తను జైలులో ఉన్న వెళ్లిన వారికి సైతం భరోసా ఇస్తున్నట్టు తెలుస్తోంది. ఇది ఆతని స్థిరత్వాన్ని చెపుతోందనక చెప్పక తప్పదు..

**తెలంగాణలో గ్రూప్ 2 ఉద్యోగ నియామక పరీక్షలు మరోసారి వాయిదా వేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కారణంగా గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేసినట్లు టీఎస్ పీఎస్సీ తెలిపింది. ఇలా పే పతే వాయిదాలుర నిరరుద్యోగులలో అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నాయి. మీరేమంటారు సార్.**

**– కాత్యాయనీ కలివరపు, వరంగల్**

అవును నిజమే కాత్యాయనిగారూ... ఇలా పరీక్షలు వాయిదా పడుతుంటే అభ్యర్ధులు మానసిక వత్తిడికి లోనవుతారు. కానీ ఈ సారి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కారణంగా గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా పడిదన్నది నిజం. . గతంలో ఆగస్టు 29, 30 తేదీల్లో నిర్వహించాల్సిన పరీక్షలను అభ్యర్థు కోరిక, భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని నవంబర్ కు వాయిదా వేయడం తెలిసిందే. తాజాగా ఎన్నికల నేపథ్యంలో మరోసారి వచ్చే ఏడాదికి గ్రూప్ 2 ఎగ్జామ్ వాయిదా వేశారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. గ్రూప్–2 పరీక్ష వాయిదా వేయాలని సమావేశంలో కమిషన్ నిర్ణయించింది. కొత్త తేదీల ఖరారుకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నారు.


**ప్రముఖ ఆర్థిక వేత్త, తత్త్వవేత అయిన అమర్త్య కుమార్ సేన్ చనిపోయారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలో నిజముందా? ఇలాంటి ఫేక్ వార్తలు తయారు చేసి వదలటం మంచిదా?**

**– కెవివి కృష్ణమూర్తి, హైదరాబాద్**

అవును కృష్ణ మూర్తి గారూ ప్రముఖ ఆర్థిక వేత్త, తత్త్వవేత అయిన అమర్త్య కుమార్ సేన్ చనిపోయారంటూ సామాజిక మాద్యమాలలో వస్తున్న కథనాలు ఫేక్ వార్తగా నిర్ధారణ అయ్యిందది. ఇందుకు ఓ ప్రముఖ వ్యక్తి ట్వీట్ కారణం అని తేలిందది. . నోబెల్ బహుమతి గ్రహీత అయిన అమెరికన్ చరిత్రకారిణి క్లాడియా డేల్ గోల్డిన్ అమర్త్యసేన్ చనిపోయారని ఎవరో ఇచ్చిన సమాచారం అందుకుని ట్వీట్ చేశారు. దీంతో ప్రముఖ డిజిటల్ వార్తా సంస్థలు వార్తలు ప్రచురించాయి. కాసేపటికి దీనిపై క్లారిటీ రావటంతో ఆమె దానిని డిలిట్ చేసారు. అయినా సామాజిక మాద్యమాలలో ఆ వార్త దావనంలా వ్యాపిస్తుండటంతో కుమార్తె నందనాసేన్ "ఫ్రెండ్స్, మీ ఆందోళనకు ధన్యవాదాలు కానీ అది ఫేక్ న్యూస్. నాన్న గారు చాలా బావున్నారు. మేం ఫ్యామిలీ అంతా ఈ వారాన్ని కేంబ్రిడ్జ్ లో బాగా గడిపాం. మేం బాయ్ చెప్పేసి వచ్చేటప్పుడు ఆయన హగ్ కూడా ఇచ్చారు. ఇంకా ఆయన హార్వర్డ్‌లో వారానికి రెండు కోర్సులు బోధిస్తున్నారు. ఇంకా ఆయన బిజీగా ఉన్నారు" అని అమర్త్యసేన్ కుమార్తె నందనా సేన్ ట్వీట్ చేశారు.

## మహాత్ముని అంతరంగికుడు మహదేవ్ దేశాయ్

**లెజెండ్**




జాతిపిత మహాత్మాగాంధీ సేవ కోసం సర్వం త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహదేవ్ దేశాయ్. నిజానికి గాంధీకి అంతరంగికుడు. ఆయన లేకుండా మహాత్ముని జీవితం గురించి సంపూర్ణంగా తెలిసేది కాదంటే అతిశయోక్తి కాదేమో. ఆయన మహాత్మా గాంధీ వ్యక్తిగత కార్యదర్శి. గాంధీకి సంబంధించిన ప్రతి విషయం స్వయంగా దేశాయే చూసేవారు.

మహదేవ్ దేశాయ్ (1 జనవరి 1892%--% 15 ఆగస్టు 1942) 1892 జనవరి 1 న గుజరాత్ లోని సూరత్ జిల్లాలో సారస్ అనే గ్రామం లో ఉపాధ్యాయుడైన హరిభాయి, జన్మాబెన్ దంపతులకు జన్మించా రు.13 సంవత్సరాల వయసులో మహాదేవ్ దుర్గాబెన్ ను వివాహ మాడారు. ఆయన సూరత్ ఉన్నత పాఠశాల, ముంబయిలోని ఎల్ఫిన్ స్టోన్ కాలేజిలో చదివారు. ఆయన బి.ఎ పట్టభద్రుడు.

మహదేవ్ దేశాయ్ మొదటిసారి 1915 లో గాంధీని కలిసారు.

దేశాయ్ 1917లో సబర్మతీ ఆశ్రమంలో ఆయన భార్య దుర్గాబెన్తో పాటు చేరారు. ఆ సంవత్సరం చంపారన్ ఉద్యమం జరిగింది.

ఆయన డిసెంబర్ 13,1917 నుండి ఆగస్టు 14,1942 వరకు ఆయన మరణించే తేదీ ముందురోజు వరకు ఒక డైరీని నిర్వహించారు. దానిలో ఆయనకు మహాత్మాగాంధీ సాన్ని హిత్యం గురించి వ్రాసారు. బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని 1919లో అరెస్టు చేసినపుడు గాంధీజీ తన వారసునిగా దేశాయ్ ని ప్రకటిం చారు.

దేశాయ్ మొదటిసారి 1921 లో అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆయన 25 సంవత్సరాలపాటు గాంధీజీకి వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్నారు.

గాంధీజీ కంటే ముందే వేకువ జామున లేచేవారు. గాంధీతో నిరంతరం గడపేవారు. ఆరోజు జరిగిన విషయలను డైరీలో నమోదు చేసేవారు. అన్నీ తానే అయి చూసేవారు. 1920 లో మోతీలాల్ నెహ్రూ తన వార్తా పత్రిక ప్రింటింగ్ ప్రెస్సు బ్రిటిష్ ప్రభుత్వం జప్తు చేసిన తరువాత చేతితో వ్రాసిన సైక్లోస్టైల్ వార్తా పత్రికను బయటకు తీసుకు రావడం ద్వారా దేశాయ్ సంచలనాన్ని సృష్టించారు దేశాయ్.

1921 లో దేశాయ్ను తన రచనలకు ఒక సంవత్సరం కఠిన మైన జైలు శిక్ష విధించారు.

దేశాయ్ 1924 లో నవజీవన్ సంపాద కుడిగా బాధ్యతలు స్వీకరించారు. 1925 నుండి గాంధీ ఆత్మకథ, యంగ్ ఇండియాలో దాని సీరియల్ ప్రచురణ కోసం ఆంగ్లం లోకి అను వాదం ప్రారంభించారు. మరుసటి సంవత్సరం ఆయన సత్యాగ్రహ ఆశ్రమ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్ అయ్యారు. సర్దార్ పటేల్తో కలిసి బార్డోలి సత్యా గ్రహంలో పాల్గొన్నారు. గుజరాతీ లో సత్యాగ్రహ చరిత్రను వ్రాసారు. దీనిని ఆంగ్లంలోకి ది స్టోరీ ఆఫ్ బార్డోలిగా అనువదించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు ఆయన్ను అరెస్టు చేసి జైలులో పెట్టారు. గాంధీతో పాటు మిరాబెన్, దేవదాస్ గాంధీ, ప్యారేలాల్ లతో కలిసి రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యారు. కింగ్ జార్జ్ %ఎ% ను కలిసేందుకు గాంధీతో పాటు వెళ్ళిన ఏకైక వ్యక్తి ఆయన. 1932 లో దేశాయ్ను మళ్లీ అరెస్టు చేసి గాంధీ, సర్దార్ పటేల్తో కలిసి జైలుకు పంపారు. 1933 లో జైలులో ఉన్న ఈ సమయంలోనే ఆయన "గీత ప్రకారం గాంధీ" పుస్తకాన్ని రాశారు. దేశాయ్ 1939 లో రాక్కోట్, మైసూర్ రాచరిక రాష్ట్రాలలో ప్రజల ఉద్యమాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. దేశాయ్ చివరి జైలు శిక్ష 1942 ఆగస్టు 8 నాటి క్విట్ ఇండియా ప్రకటన తరువాత జరిగింది. ఆయన 1942 ఆగస్టు 9 ఉదయం అరెస్టు చేయబడ్డారు. ఆరు రోజుల తరువాత ఆగస్టు 15 1942న గుండె పోటుతో మరణించే వరకు గాంధీతో పాటు అగాఖాన్ ప్యాలెస్లో ఉన్నారు. గాంధీజీ స్వయంగా దేశాయ్ భౌతిక కాయానికి స్నానం చేయించారు. ఆగాఖాన్ పాలెస్ మైదానంలో ఆయనను దహనం చేసారు. ఆ ప్రదేశంలో ప్రస్తుతం ఆయన సమాధి ఉంది. భారత తపాలా శాఖ దేశాయ్ గౌరవార్థం 1983లో తపాలా బిళ్ళపై ఆయన బొమ్మను ముద్రించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల....**
**9440595494**

## నవ కవిత్వం

### తొలి మెట్టు




అమ్మ నేర్పిన భాష
అమ్మలా విలువైన భాష,
మనసుమెచ్చే భాష
భావి బాటకు మూలధనమైనదే
అమ్మ భాష.

మంచి గంధం,మల్లెపూవులా
పరిమళాలు పంచుతూ,
బండరాళ్లకు ప్రాణం పోసిన
శిల్పిలా
మూర్తిమత్వాన్ని
పెంపొందింపచేసేదే
ఉగ్గుపాల భాష.

మమతలు నింపే
విలువలు పెంచే
సాంస్కృతిక వారసత్వజ్యోతైన
మాతృభాషలో,
ప్రతీ పలుకు మాధుర్యం
ఆలోచనలు అమృతం.

సృష్టిలో ఎన్ని ప్రేమలు
లభించినా
అమ్మ ప్రేమను మించలేవు.
బ్రతుకు తెరువుకోసం
ఎన్ని భాషలు నేర్చినా,
మాతృభాషలోని మార్దవం
ఇసుమంతైనా వాటిలో
లభించదు.
అందుకే...
వ్యక్తి వికాసానికి
అమ్మ భాష తొలిమెట్టని
గుర్తెరిగి,
మాట నేర్పిన భాషను
అందరూ మెచ్చేట్టుగా
పలుకుదాం.
మాతృభాషలోని తియ్యదనం
ఆస్వాదిద్దాం మనసారా...

**వేమూరి శ్రీనివాస్,**
**9912128967**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**

ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులు ఎదుర్కొంటున్న వేదనలను కళ్లకు కట్టినట్టు ప్రచురించిన కథనం మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసాలు రాయించి ప్రచురిస్తున్న మీ కు, సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మరచిపోయి బావదారిద్రంలో ఉన్న వారికి ఉపయోగపడుతుందని నా మనవి.


**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**ఘుమఘుమలు అదురుతున్నాయి**

వారం వారం భాగ్యలక్ష్మి వివిధ రకాలైన వెరైటీ వంటలు రాస్తూ, ఆరో పేజీని ఘుమఘుమలాడి స్తు న్నారు. ఆరోగ్యం, ఆనందం సమ్మి ళితంగా ఆమె చేస్తున్న ప్రయోగా లకు ధన్యవాదా లు. ఆమె నుంచి మరిన్ని కొత్త వంటల రుచులను కోరుకుంటు న్నాం. స్వీట్లు, స్నేక్స్ తయారీలోనూ కొత్త కొత్త రుచులను పరిచయం చేయాలను ఆశిస్తున్నాం.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**




వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**
**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే రంకు ధారావాహిక మెచ్చు కోలు గా ఉంది. రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**– జి. సర్వేశ్వరరావు, తెనాలి**

## దుఃఖం



మిమ్మల్ని స్నేహించే వారు
వారి జీవనంలోకి తిరిగి
వెళ్లిపోతూ
మీ కఠినమైన దుఖంతో
మిమ్మల్ని నిర్దయగా వదిలేస్తారు..
వారి ఓదార్పు మాటలు చాలా
కాలం నిలబడవు..!

ఒంటరితనం లోతుల సాక్షిగా
మీలో ఇంకిన సముద్రాలను
వదిలివేయడానికి
మీలోని ఉద్వేగం సరిపోదు..
అయినా అన్నివైపులా పదునైన
దుఃఖాన్ని
మీకై మీరు వదలడానికి
సంకల్పించాలి..!

మీరు పడుకున్న మంచం మీద
బొట్లు బొట్లుగా రాల్చినకన్నీటి
దిండును
అల్మారాలో పెట్టి తాళం వేసి
అక్కడ మసకబారిన గది గోడలపై
పేరుకు పోయిన జ్ఞాపకాల్ని
ఓదార్చండి..!


అకస్మాత్తుగా ఒక రోజు
మీ లోగిలిలో మిగిలిపోయిన
మరిన్ని భావాలనుమీరు
కనుగొంటారు
అప్పుడు స్పష్టంగా కనిపిస్తుంది
చాలా కాలం తర్వాత తిరిగి
వచ్చిన కాంతిపుంజం..!


అసంపూర్ణమైన దుఃఖానికి
చరమగీతం పాడి
మీరు మీ మది గదిలోకి వస్తారు
మీరు వాయిదా వేసిన చాలా
పనులను
మీరు గుర్తుకు తెచ్చుకున్నప్పుడు
చాలా ప్రయాణాలు మీలోకదలికకి
సిద్ధమయిపోతాయి...!

మీరు కష్టాల నుండి బయటకు
వచ్చి
చాలా కాలం తర్వాత చిన్నగా
నవ్వినప్పుడు
మీ నవ్వుతో దీర్ఘంగా
అణచివేయబడ్డదంతా
ఆనంద భాష్పమైబయటకు
రావాలి..!
గూడును వదిలి గొంగలి పురుగు
సీతాకోకచిలుకైపోవాలి..!!

**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847**

ఫన్ చ్







నారు

# అమ్మలగన్న మాయమ్మ బెజవాడ కనకదుర్గమ్మ



విజయవాడ కనకదుర్గ ఆలయం మహా మహిమాన్వితమైంది. అమ్మవారి చలవతో మొక్కులు నెరవేరుతాయని స్థానికులు తమ అనుభవాలను చెప్తారు. ఈ ఆలయంలో అడుగు పెట్టగానే ఒక ప్రశాంతత ఆవరిస్తుంది. అలజడులు, ఆందోళనలు మటుమాయమై అంతులేని ఆనందం అనుభూతికొస్తుంది. దసరా నవరాత్రుల మహోత్సవాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాదిమంది భక్తులు ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకుని తరిస్తారు ఇంద్రకీలాద్రిపై వెలసిన ఈ కనకదుర్గమ్మ మహా శక్తి స్వరూపిణి.

విజయవాడ కనకదుర్గ గుడి, కృష్ణా నది ఒడ్డున ఇంద్రకీలాద్రి పర్వతం మీద ఉన్న ది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో పెద్ద దేవాలయం (మొదటిది తిరుమల తిరుపతి దేవస్థానం). హిందూ పురాణాలలో అమ్మవారి గురించి ప్రస్తావన ఉంది. ఆలయం లో అమ్మవారి విగ్రహం సుమారు నాలుగు అడుగుల ఎత్తు ఉంటుంది. మిరిమి ట్లు గొలిపే ఆభరణాలు, పూలతో అలంకరించబడి ఉంటుంది. విగ్రహానికి ఎనిమిది చేతులు ఉన్నాయి. ఒక్కో చేతిలో ఒక్కో ఆయుధం ఉంటుంది. త్రిశూలంతో మహిషాసురుని గుండెలో పొడుస్తున్న భంగిమలో ఉంటుంది.


**చరిత్ర ఇదీ :** కృతయుగానికి పూర్వం రాక్షసుల బాధ భరించ లేక ఇంద్రకీలుడనే మహర్షి దుర్గాదేవిని గురించి తపస్సు చేసి అమ్మవారిని తనపైనే నివాసముండి రాక్షసులను సంహరించమప్రార్థించగా, అమ్మవారు కీలుని పర్వతంగా నిలబడమని కృత యుగంలో రాక్షస సంహారం చేసిన తరువాత తాను ఆ పర్వతం మీద నిలిచి ఉం టానని మాటిచ్చింది. కీలుడు కీలాద్రిగా మారి అమ్మవారి కొరకు ఎదురు చూస్తూ ఉన్నాడు. త్రిమూర్తుల తేజోకాంతులతో అవతరించిన మహా శక్తి స్వరూ పిణి మహిషాసురుని వధించి,అదే స్వరూపంతో ఇక్కడ స్వయంభువుగా రౌద్ర రూపం తో వెలసింది. భవిష్యత్తులో ఊహించని ఆపదలు వచ్చినప్పుడు తమను కాపాడేందుకు అందుబాటులో ఉండమని దేవతలు, మునులు ప్రార్థన చేయగా ఇంద్రకీలాద్రిపై స్థిర నివాసం ఏర్పరచు కుంది. అమ్మవారిని సేవించుకోవడానికి ఇంద్రాది దేవతలు ఇక్కడకు తరచూ రావడం వలన కీలాద్రి ఇంద్రకీలాద్రిగా మారింది. ఆనాటి వీర శాక్తేయులు దేవికి వామాచార పద్ధతిలో జంతు బలులు, నరబలులు నివేదించి పూజలు చేసేవారు. దాంతో దేవీ మూర్తి మరింత ఉగ్రరూపాన్ని ధరిం చింది. దానివల్ల పూజల్లో ఏ చిన్న తప్పు జరిగినా కొండ క్రింది ఉన్న బెజవాడలో ఏదో ఒక ఉపద్రవం వచ్చిపడుతూ ఉండేది. ఆది శంకరాచార్యులవారు తమ దేశ పర్యటనలలో ఈ అమ్మవారిని దర్శించిన వుడు కొండపై జోతిర్లింగం అదృశ్యంగా ఉండడా న్ని గమ నించి అమ్మ ఆలయ ఉత్తరభాగాన మల్లి కార్జును డిని వునఃప్రతిష్టించారు. అప్పటివరకు మహా రౌద్రంగా ఉన్న అమ్మవారిని ఆలయంలో శ్రీ చక్ర యంత్ర ప్రతిష్ట చేసి శాంతింపచేసారు. అప్పటి నుండి అమ్మ పరమశాంత స్వరూపినిగా భక్తులను కనువిందు చేస్తుంది. ఆనాటినుంచి బలులు పోయి అమ్మవారికి కుంకుమార్చనలు జరగనారంభించా యనీ భక్తుల విశ్వాసం. కొండపై ఉన్న అమ్మవారి దేవాలయానికి వెళ్లే మెట్లన్నీ పసువు కుంకుమా దులతో అలరారుతూ భక్తుల కాంక్షలకు ప్రతి రూపంగా కనబడుతూ ఉంటాయి. ఇక్కడ వెలసిన మహిషాసురమర్దిని ఆమె కనకవర్ణంతో వెలుగుతు న్న కారణంగా కనక దుర్గ అయింది. అయితే సముద్రం వైపు పయనిస్తు న్నకృష్ణవేణికి ఇంద్రకీలాద్రి పర్వతం అడ్డొచ్చిందని మరోకథ. తనకు కొంచెం దారిమ్మని కృష్ణానది ప్రార్థించడంతో కనకదుర్గమ్మ కరుణించిందని చెబుతారు. బెజ్జం మార్గం ద్వారా కృష్ణవేణి ముందుకు పయన మైంది. అందువల్లే ఈ ఊరు బెజ్జంవాడ అని పేరు కలిగి అదే తరవాతి రోజుల్లో బెజవాడగా రూపాంతరం చెందిందంటారు. తాను చేసిన సహాయానికి ప్రతిగా కృష్ణవేణమ్మ ముక్కు వుడక ను కనకదుర్గాదేవి అరువు తీసుకుందనీ, అది తిరిగి ఇవ్వక్కర్లేకుండా తాను కొండ మీదకు లంఘించి అక్కడ ఆవాసం ఏర్పరచు కుం దనీ అంటారు

**శివ– అర్జునుల యుద్ధం :** పాండవమధ్యముడు అయిన అర్జునుడు అరణ్య వాస సమయంలో తన అన్న ధర్మ రాజు ఆజ్ఞమీద ఇంద్రకీలాద్రి మీద ఇంద్రుని కొరకు తపస్సు చేసాడు. అప్పుడు ఇంద్రుడు ప్రత్యక్షమై శివమంత్రం ఉపదేశించి, పాశుపతాస్త్రం కొరకు శివుని ఆరాధించమని చెప్తాడు. ఒకానొక రోజు అతి భయంకరమైన పెద్ద పంది ఒకటి వచ్చి తపస్సుకి భంగం కలిగించసాగింది. తపోభంగమైన అర్జునుడు దాన్ని వేటా డసాగాడు. కాని అది చాలా చురుకుగా బాణాలనుంచి తప్పించుకొని పారి పో యింది. ఎట్టకేలకు అర్జునుడు గురిచూసి దాని మీదకు బాణం వేసాడు. కాని దగ్గరకు వెళ్ళి చూస్తే దానికి రెండు బాణాలు గుచ్చుకొని ఉన్నాయి. అంతలో ఒక కోయదొర వచ్చి ఆ పందిని తీసుకొని వెళ్ళ సాగాడు. అప్పుడు అర్జునుడు ఆ పంది ని నేను సంహరించాను కాబట్టి ఆ పంది నాది అని వాదించసాగాడు. దానికి ఆ కోయదొర నవ్వాడు.దానికి కోపం వచ్చిన అర్జునుడుఅతనితో ఎవరు గొప్పో తేల్చుకుందామని యుద్ధానికి దిగాడు. అరు నుడు ఎన్ని దివ్యాస్త్రాలు వేసినా కూడా ఆ కోయరాజుని ఏమీచేయలేక పోయాడు. తన దివ్యాస్త్రాలు వృదాఅయిన కార ణంగా అర్జునుడు తన విల్లు తీసుకొని ఆ కోయరాజు తలమీద కొట్టబోతాడు. అప్పుడు ఆ కోయరాజు మాయమై ఆ ప్రదే శంలో పరమశివుడు ప్రత్యక్షమై నవ్వు తూ కనిపిస్తాడు. పరమశివుని తో యుద్ధం చేసిన కారణానికి అర్జునుడు ఎంతో సిగ్గుపడి, శివుని స్తుతిస్తాడు. దానికి సంత సించిన శివుడు అర్జునుడికి పాశుపతాస్త్రం ఇచ్చి, దాన్ని అత్యవసర సందర్భాలలో, అరుదుగా మాత్రమే వాడాలి అని చెప్తా డు. తర్వాత శివుడు అర్జునికి నిగ్రహం సాధించమని చెప్పి అప్పుడు మాత్రమే అస్త్రాలు లోకకళ్యాణంకు ఉపయోగపడ తాయి అని చెప్పి మాయమవుతాడు. వేటగాడిగా ఉన్న పరమశివుడితో పోరాడిన అర్జునుడు విజయుడు కావటంతో పాశుపతాస్త్రాన్ని అందించాడని, అర్జునిడి విజయనామం వల్ల యీ ప్రాంతానికి విజయవురి, విజయవాటిక, విజయవాడ అని పేర్లు వచ్చాయని చెప్తారు.

**మరో కథనం ప్రకారం :** సతీదేవి దక్ష ప్రజాపతి కూతురు. తండ్రి ఇష్టానికి వ్యతిరేకంగా సతీదేవి పరమేశ్వ రుని పెళ్ళి చేసుకుంది. శివుడు ఏమీ లేని బికారి అని, స్మశానంలో తిరుగుతాడని, శరీరంమీద బూడిద తప్ప మరేం ఉండదని దక్షుడికి చాలా చిన్నచూపు. తాను ఎంతగా చెప్పినా వినకుండా కూతురు శంకరు డినే పెళ్ళి చేసుకోవడంతో చాలా కోపం వచ్చింది. ఒక సందర్భంలో దక్షుడు మహా యజ్ఞం ప్రారంభించాడు. ఆ యజ్ఞానికి అందర్నీ ఆహ్వానించాడు కానీ సొంత కూతుర్ని, అల్లుడిని పిలవలేదు. తండ్రి యజ్ఞానికి పిలవనందుకు సతీదేవి చాలా బాధపడింది. కానీ తనకు తానే సర్దిచెప్పుకుని, వుట్టింటివాళ్ళు పనిమాలా పిలిచే దేమిటి, తానే వెళ్ళాలి అనుకుంది. మహాశివుడు వద్దని వారిస్తున్నా, వినకుండా, ఒప్పించి వెళ్ళింది. తీరా సతీదేవికి అక్కడ సంతోష స్వాగత వచనాలు కాదుగదా కనీసం "అమ్మా, వచ్చావా" అనే పలకరింపు కూడా కరువైంది. పైగా దక్షుడు పరమేశ్వరుని తూలనాడుతూ మాట్లాడి, నలుగురిముందూ ఎంతగానో అవహే ళన చేశాడు. సతీదేవి ఆ అవమానాన్ని తట్టుకోలేకపోయింది. తక్షణం యజ్ఞ గుండంలో దూకేసింది. జరిగిన ఘోరానికి పరమేశ్వరుడు ఆగ్రహోదగ్రు డయ్యా డు. ఆ కోపావేశంలో అంతటినీ దహింపచేసే వాడే. కానీ శ్రీహరి ప్రత్యక్షమై పరమశివుని శాంతింపచేశాడు. దహనమైన సతీదేవి దేహాన్ని ఇంద్రకీలాద్రి పర్వతంపై నిక్షిప్తం చేశారు. అలా అక్కడ కనక దుర్గమ్మ ఆలయం వెలసిందట.

**మల్లేశ్వరుడు :** బ్రహ్మ ఇంద్రకీలాద్రి పర్వతం పైన ఒక శివలింగం ప్రతిష్ఠించి మల్లెపూలతో అర్చిం చిన కారణంగా ఇక్కడున్న స్వామికి మల్లేశ్వరుడు అని పేరు కలిగిందని ఒక ఐతి హ్యం. స్వామికి వామపక్షాన ఉండాల్సిన ఆ దేవి దక్షిణం వేవు ఉండి ఎంతో శక్తి మంతురాలయిందంటారుఇక్కడ దుర్గా దేవి స్వయంభువుగా (తనకు తానుగా) వెలసిందని క్షేత్ర వురాణంలో చెప్పబడింది.

**దసరా ఉత్సవాలు :** నవరాత్రి ఉత్సవాలు ఈ దుర్గాదేవి అమ్మవారికి ప్రతి ఏటా జరిగే శరన్నవరాత్రులు ఎంతో విశిష్టమైనవి, శుభప్రదమైనవి, మంగళక రమె నవి, వివిధాలంకార భూషితయైన అమ్మ వారిని దర్శించి, ఆ తల్లికి అత్యంత ప్రీతి పాత్ర మైన కుంకుమార్చనలో స్వయంగా పాల్గొని, ఆ దుర్గాదేవి కరుణా కటాక్ష వీక్షణాన్ని పొందవచ్చు. శ్రీ కనకదుర్గా దేవి అమృత నిలయం క్షేత్రం, తీర్థం, అధి ష్టాన దైవపరంగా అగ్రశ్రేణికి చెందిన ఈ సుందర ఆలయానికి యుగ యుగాల ఘన చరిత్ర, తరతరాల తరగని కీర్తి అమరి యున్నాయి. విజయవాటి కావురి ఇంద్రకీలాద్రిపై స్వయంభూవుగా వెలసిన శ్రీ కనకదుర్గాదేవి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి అని పద్మవురాణం, బ్రహ్మ వురాణం, బ్రహ్మ వైవర్త వురాణం, దేవీభాగవతం అద్భుతమైన తీరులో అభివర్ణించాయి.



**అమ్మవారి అవతారాలు**

దసర నవరాత్రి ఉత్సవలలో ప్రతి రోజు ఒక అవతారముతో అమ్మ దర్శనము ఇస్తారు. ఈ మొదటి రోజు బాల త్రివురసుందరి దేవి, రెండవ రోజు గాయత్రి దేవి, మూడవ రోజు అన్నపూర్ణా దేవి, నాలుగవ రోజు లలితా త్రివుర సుందరి దేవి, ఐదవ రోజు సరస్వతి దేవి, ఆరవ రోజు దుర్గాదేవి, ఎడవ రోజు మహాలక్ష్మిదేవి, ఎనిమిదవ రోజు మహిషాసురమర్ధినిదేవి, తొమ్మిదవ రోజు రాజరాజేశ్వారిదేవి. కనక దుర్గ దేవాలయం లోపలి భాగం ఐదవ రోజున జరిగే సరస్వతి అమ్మవారి అలంకరణ రోజు అమ్మవరి జన్మనక్షత్రంగా అనగా ములానక్షత్రంగా భావిస్తారు. ఆ రోజున వేలాది మంది భక్తులు,విద్యార్థులు తరలివస్తారు. ఈ దేవాలయంను దర్సించుటకు అనేక మంది భక్తులు అనేక ప్రదేశాలు నుండి వస్తారు.

– వైశ్యరాజు జగదీష్,
9640405035

# కనువిందు చేసే అమ్మవారి అవతారాలు

శుక్ల పక్ష పాడ్యమి మొదలు నవమి వరకు గల నవ రాతలను శరన్నవరాత్రులు లేదా దేవీ నవరాత్రులు అంటారు. దక్షిణాయనంలో ఇది హిందువులకు ఎంతో ప్రాముఖ్యత గల పండుగ ఉపనిషద్వాక్యమైన మాతృ దేవోభవకు ప్రతిబింబంగా మన సంస్కృతిని పరివారాన్ని సమైక్యతను పరిరక్షించే పవిత్ర స్త్రీ మూర్తిని ఈ శరన్నవరాత్రులలో సర్వ శక్తి స్వరూపిణి అయిన అమ్మవారి రూపంలో శక్తి ప్రదాతయైన దుర్గగా జ్ఞానప్రదాతయైన సరస్వతిగా ఐశ్వర్య ప్రదాతయైన లక్ష్మిగా పూజిస్తాం. ఈ దసరా నవరాత్రులు ఎంతో సరదాగా సందడిగా ఉండి మనలో భక్తిని స్నేహాన్ని సౌభ్రాతృత్వాన్ని కలిగిస్తాయి. అనంత నామాలు రూపాలు గల అమ్మవారిని ఏ నామంతోగాని ఏ రూపంతో గాని భక్తి - ప్రపత్తులతో ఆరాధించే వారికి సర్వము మంగళకరము, శుభప్రదము. ఈ తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది రూపాలలో అలంకరణలు చేసి పూజిస్తారు.



**బాలాత్రిపుర సుందరి :** మొదటి రోజు అమ్మవారి స్వరూపం బాలా త్రిపుర సుందరి. శ్రీశక్తి కౌమారి రూపం బాల -. అమ్మవారి మూడు రూపాలలో కనిపిస్తుంది ఒకటి కుమారిగా బాలత్రిపుర సుందరి, రెండు యవ్వనవతిగా లలితాత్రిపుర సుందరి, మూడు వృద్ధరూపం త్రిపుర భైరవి. బాల త్రిగుణైక శక్తి సరస్వతి విజ్ఞానం, కాళిక శక్తి, లలిత సౌభాగ్యం కలువుకున్నది. బాల ఆనందప్రదాయిని. బాల్యంలో ఉన్న నిర్మలత్వానికి ప్రతీక. మనసు,బుద్ధి, అహంకారం ఈ తల్లి అధీనంలో ఉంటాయి. అభయహస్తం, అక్శమాల ధరించిన బాలరూపాన్ని ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి, నిత్యసంతోషం కలుగుతుంది. శ్రీ చక్రంలో మొదటి దేవత బాల. కాబట్టి త్రిపుర సుందరి అనుగ్రహంకోసం ఉపాసకులు ముందు బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అందించే తల్లిగా బాల భక్తుల పూజలందుకుంటుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్ళలోపు బాలిక లకు అమ్మవారి స్వరూపంగా పూజ చేసి, కొత్తబట్టలు పెట్టాలి. ఓం ఐం హ్రీం శ్రీం బాల త్రిపుర సుందర్యై నమ్మ అని నూటా ఎనిమిది సార్లు చద వాలి. అమ్మవారికి ప్రత్యేకం గా పాయస నైవేద్యం పెట్టాలి. త్రిశతి పారా యణం చెయ్యాలి.

**రెండోరోజు: శక్తి అవతారం -గాయత్రి దేవి :** రెండో రోజు అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరిస్తారు. గాయత్రి సకల వేద స్వరూపిణి. అన్ని మంత్రాలకు మూల శక్తి. అందుకే గాయత్రి మంత్రం మూల మంత్రం. తల్లి ఐదు ముఖములతో ప్రకాశిస్తూ ఉంటుంది అవి ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలలో ప్రకాశిస్తూ ఉంటాయి. చేతులలో శంఖ, చక్ర, గద, అంకుశాదులు ధరించి దర్శనమిస్తుంది. పురాణాల ప్రకారం ఆమె ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృాఎదయంలో విష్ణువు, శిఖపఈ రుదడు ఉంటారు. అమ్మ ప్రాత్ణకాలంలో గాయత్రిగానూ, మధ్యాహ్నకాలంలో సావిత్రిగాను, సాయంసంధ్యలో సరస్వతిగానూ పూజలందుకుంటోంది. గాయత్రీ ధ్యానం అనంత మంత్రశక్తి ప్రదాత. అన్ని కష్టాలు, ఉపద్రవాలు శాంతిస్తాయి. గాయత్రి ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. ఆది శంకరులవారు గాయత్రీమాతను అనంత శక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్ర జపం చతుర్వేద (నాలుగువేదాల) పారాయణం అంత ఫలితాన్ని ఇస్తుంది. నవరాత్రులలో ఈ రోజు అమ్మవారిని ఉపాసన చేసి, అల్లవు గారె నివేదన చెయ్యాలి. గాయత్రి స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చెయ్యాలి. గాయత్రి స్తోత్రాలను పారాయణ చెయ్యాలి.

**మూడోరోజు: అన్నపూర్ణాదేవి :** అన్నం పర్రబహ్మ స్వరూపం. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం. అన్నపూర్ణ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిభిక్షువైన మహాశివునికి భిక్షపెట్టిన తల్లి అన్నపూర్ణ. ప్రపంచ సృష్టి పోషకురాలు అమ్మ అనే అంతరార్థం ఈ అవతారికలో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయశుభాలను అందిస్తుంది. అన్నపూర్ణను ధ్యానిస్తే మేధాశక్తి వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్శుద్ధి, వాక్సిద్ధి, భక్తిశ్రద్ధలు, ఐశ్వర్యం కలుగుతాయి. భక్తుని సకలసంపూర్ణునిగా అనుగ్రహిస్తుంది ఈ తల్లి. బుద్ధి జ్ఞానాలను ఈ తల్లి వరంగా ఇస్తుంది. పరిపూర్ణభక్తితో తనను కొలిచైన భక్తుల పోషణభారం ఈమె వహిస్తుందని అర్షవాక్యం. ఈ రోజున అమ్మవారిని అన్నపూర్ణగా అలంకరిమ్చి, తెల్లని పుష్పాలతో పూజ చెయ్యాలి. హీం శ్రీం, క్లీం ఓం నమోభగత్యన్నపూర్ణేశి మమాభిలాషిత మహిదేవ్యన్నం స్వాహా అనే మం త్రాన్ని జపించాలి. అమ్మవారికి దధ్యోజనం, కట్టెపొంగలి నివేదనం చెయ్యాలి. అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చెయ్యాలి.

**నాలుగోరోజు: కాత్యాయని దేవి :** అన్నం పర్రబహ్మ స్వరూపం. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం. అన్నపూర్ణ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిభిక్షువైన మహాశివునికి భిక్షపెట్టిన తల్లి అన్నపూర్ణ. ప్రపంచ సృష్టి పోషకురాలు అమ్మ అనే అంతరార్థం ఈ అవతారికలో కనిపి స్తుంది. అమ్మ ధరించిన రసపాత్రఅక్షయశుభాలను అందిస్తుంది. అన్నపూర్ణను ధ్యానిస్తే మేధాశక్తి వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్శుద్ధి, వాక్సిద్ధి, భక్తిశ్రద్ధలు, ఐశ్వర్యం కలుగుతాయి. భక్తుని సకలసం పూర్ణు నిగా అనుగ్రహిస్తుంది ఈ తల్లి. బుద్ధి జ్ఞానాలను ఈ తల్లి వరంగా ఇస్తుంది. పరిపూర్ణభక్తితో తనను కొలిచైన భక్తుల పోషణభారం ఈమె వహిస్తుందని అర్ష వాక్యం. ఈ రోజున అమ్మవారిని అన్నపూర్ణగా అలంకరిమ్చి, తెల్లని పుష్పాలతో పూజ చెయ్యాలి. హీం శ్రీం, క్లీం ఓం నమోభగత్యన్నపూర్ణేశి మమాభిలాషిత మహిదేవ్యన్నం స్వాహా అనే మంత్రాన్ని జపించాలి. అమ్మవారికి దధ్యోజనం, కట్టెపొంగలి నివేదనం చెయ్యాలి. అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చెయ్యాలి.

**అయిదోరోజు: లలితా త్రిపురసుందరి :** త్రిపుర్రతయంలో రెండో శక్తి లలితా త్రిపుర సుందరి. దేవి ఉపాసకులకు ఈమె ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వరీ స్వరూపం ఈ తల్లి. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్టాన దేవతగా లలితాత్రిపుర సుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈమె. చెరుకుగడ, విల్లు, పాశాంకుశములను ధరించిన రూపంతో కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీదేవి పూజలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. దారిద్ర్య ద్ణుఖాలను తొలిగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈమె సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి, సృష్టి, స్థితి, సంహార రూపిణి. కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు (ముత్తదువులకు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. శ్రీచక్రానికి కుంకుమార్చన చెయ్యాలి. లలితా అష్టోత్తరంతో పూజించాలి. ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమ్మ అనే మంత్రాన్ని సార్లు జపించాలి.

**ఆరో రోజు: మహాలక్ష్మీదేవి :** కమలాలు రెండు చేతులలో ధరిం చి, అభయవరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, గజరాజు సేవిస్తుండగా మూడోరోజు శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. మహాలక్ష్మి సర్వమంగళకారిణి, ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ములు సమష్టి రూపమే మహాలక్ష్మి. అమ్మవారు డోలాసురుడు అనే రాక్షసుడిని వధించింది. శక్తి త్రయంలో మధ్య శక్తి, ఈ దేవిని ఉపాసిస్తే ఫలి తాలు త్వరితంగా కలుగుతాయని పురాణాలుచెబుతున్నాయి. యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా అంటే అన్ని జీవలలోనూ ఉండే లక్ష్మీస్వ రూపం దుర్గాదేవని చండీసప్తసతి చెబుతోంది. కాబట్టి శరన్నవ రాత్రులలో మహాలక్ష్మిని పూజిస్తే సర్వ మంగళ మాంగల్యాలు కలుగు తాయి. ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మీ స్వాహా అనే మంత్రా న్ని 108 సార్లు జపించి, పూర్ణాలు నివేదన చెయ్యాలి. లక్ష్మి యంత్రా న్ని పూజించాలి, ఎరుపు రంగుపూలతో పూజిస్తూ లక్ష్మీ స్తోత్రాలను పఠించాలి.

**ఏడో రోజు: సరస్వతిదేవి :** శరన్నవరాత్రులలో మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉంది. చదువులతల్లి సరస్వతి రూపంలో దుర్గాదేవి దర్శనమిచ్చే పవిత్రమైన రోజు ఇది. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయ ముద్రతోభక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి సంహరిస్తుంది. వ్యాసుడు, వాల్మీకి, కాళిదాసు, మొదలైన లోకోత్తర చరిత్రులకు ఈమె వాగ్వైభవాన్ని వరంగా ఇచ్చింది. త్రిశక్తి రూపాల్లో అమ్మ మూడోశక్తి రూపం, సంగీత- సాహిత్యాలకు అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్మాగ్రంపై (నాలుకపై) ఈమె నివాసం ఉంటుంది. అమ్మను కొలిస్తే విద్యార్థులకు చక్కని బుద్ధి వికాసం కలుగుతుంది. అందుకే ఈ రోజున అమ్మను సరస్వతీరూపంలో ప్రత్యేకంగా పిల్లలతో (విద్యార్థులు) పూజలు చేయిస్తారు. బాసరలో జ్ఞాన సరస్వతీదేవికి ఈ దినం విశేషంగా పూజలు జరుగుతాయి. ఈ రోజు అమ్మవారి ఆధ్వర్యంలో మూలా నక్షత్ర యుక్త పూజతో విశేషంగా అక్షరాభ్యాసం చేస్తారు. దీనిని విజయారంభం అని పిలుస్తారు.

**ఎనిమిదో రోజు: మహిషాసుర మర్ధిని :** ఇది అమ్మవారి అతి ఉగ్రమైన రూపం. అశ్వయుజ శుద్ధ నవమి నాడు అమ్మవారు మహిషాసురమర్ధినిగా అవతరించి, దుష్ట శిక్షణ, శిష్టరక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా అశ్వయుజ శుద్ధనవమినే మహార్నవమిగా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహవాహనాన్ని అధిష్టించి ఆయుధాలను ధరిమ్చి, అమ్మ సకల దేవతల అంశలతో మహా శక్తిగా ఈ రొజు దర్శనం ఇస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిను వధించిన అమ్మను ఈ దినాన పూజిస్తే శత్రుభయం తొలగి సకల విజయాలు కలుగుతాయి. ఈ అమ్మను పూజిస్తే సకలదేవతలను పూజించిన ఫలితం దక్కుతుంది. ఈరోజున చండీ సప్తశతి హోమం చెయ్యాలి. అమ్మవారికి ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహినైస్వాహా మంత్రాన్ని జపించాలి. పూజానంతరం చిత్రాన్నం, గారెలు, వడపప్పు, పానకం నివేదనం చెయ్యాలి. కొన్ని ప్రదేశాలలో ఈ రోజున అమ్మవారి ఉగ్రరూపానికి జంతుబలులు ఇస్తారు. కానీ ఇప్పుడు అది బాగా తగ్గిపోయింది.

**తొమ్మిదో రోజు (విజయదశిమి): రాజరాజేశ్వరీ దేవి :**
**శ్లో సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే,**
**శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే**

అంటూ స్తుతిస్తే అమ్మలగన్న అమ్మ దుర్గాదేవి సర్వసంపదలను ప్రసాదిస్తుందని విశ్వాసం. ఆ శక్తి స్వరూపిణి, మహేశ్వరి, పరాశక్తి, జగన్మాత లేకుంటే పరమేశ్వరుడైనా ఏమీ చెయ్యలేదని శివునికి యొక్క శక్తి రూపమే దుర్గ అని ఆదిశంకరాచార్యులు అమృతవాక్కులో పేర్కొన్నారు. ఈ దుర్గాదేవి రాత్రి రూపం గలదని, పరమేశ్వరుడు పగలు రూపం గలవాడని పురాణాలు చెబుతున్నాయి. అందుచేత శివునికి అర్ధాంగిగా పూజలందుకుంటున్న మహేశ్వరిని నవరాత్రుల సందర్భంగా రాత్రిసమయాల్లో అర్చిస్తే.. సర్వపాపాలు తొలగిపోయి, సమస్త కోరికలు సిద్ధిస్తాయని పురోహితులు చెబుతున్నారు. ఎర్రటి బట్టలు ధరించి...పూజకు రాజరాజేశ్వరి, దుర్గాదేవి ప్రతిమనో లేదా పటమునో నల్లకలువలు, ఎర్రటి పువ్వులు పసువు, కుంకుమలతో అలంకరించుకోవాలి. నైవేద్యానికి పొంగలి, పులిహోర, అరటిపండ్లు, దీపారాధనకు 9 వత్తులతో కూడిన నువ్వుల దీపాన్ని సిద్ధం చేసుకోవాలి. ఆరు గంటలకు పూజను ప్రారంభించి...రాజరాజేశ్వరి అష్టకం, మహిషాసుర సంహారములను పఠించడం శ్రేయస్కరం. అలాకాకుంటేశ్రీ మాత్రే నమ్మ అనే మంత్రాన్ని 108 సార్లు జపించి.. కర్పూర హారతులు సమర్పించుకోవాలి. ఏ శుభకార్యాన్నైనా తిథి, వారము, వర్జ్యము, తారాబలము, గ్రహబలము, ముహూర్తము మున్నగునవి విచారించకుండా.. విజయదశమినాడు చేపట్టిన పని విజయతథ్యమని పురాణాలు చెబుతున్నాయి.

**- సత్య ఎంవిఎస్, విజయవాడ**

# ఫ్యాక్షనిస్టు




నల్లకొండ అనే పిలుస్తాం ఆడివంశంలో వాడి ఒంటికున్న రంగులేదు. మరొకడికి లేదు. వీడంత క్రూరమృగం ఇంకొకడు లేదు. ముమ్ముందు పుట్టడు. ఈ ఎదవ ఛస్తే పది గ్రామాలు పండుగ చేసుకుంటాయి. అలాంటి యాబ్రాసితో నీకేంటి తగవు. ఆడిని ఎవరూ ఏమీ చేయలేరు.

అప్పుడెప్పుడో నీ భర్తను చంపేశాడు. నువ్వు పోలీసులను తెచ్చి గోతిలోని శవం తీయించి పోస్ట్‌మార్టం వరకు వెళ్లావు. కత్తిగాయాలతో చచ్చాడని తేల్చి నల్లదొర ఇంటికి పోలేదు పోలీసులు.

నల్లకొండ స్టేట్‌మెంట్ ప్రకారమే పోలీసులు నడుచుకున్నారు. ఎవడి పేరు చెప్పాడో వాడింటికి పోయి కోర్టులో నిలిపారు. ఆడికి నాలుగేళ్ల జైలు శిక్ష వేశారు.

ఖూనీ చేసినట్టు ఒప్పుకున్న ఏలేసుగాడు రేపోమాపో విడుదలై వస్తాడు. గ్రామంలో ఉండే పోస్ట్‌మాస్టర్ చనువుగా విమలకు చెప్పాడు. ఆ మాటలను విని నిట్టూర్చి నాభర్తను చంపింది ఆ నల్లకొండే. వాడు శిక్ష అనుభవించలేదు. హత్య చేయని వాడు డబ్బుకోసం జైలుకు పోయాడు. ఆ కేసును తిరగదోదిద్దామని ఎంత ప్రయత్నించినా కుదరడంటున్నారు లాయర్లు.

నా భర్తను చంపి మా భూముల్ని లాక్కుని మమ్మల్ని ఊరు నుంచి గెంటించి నాలుగేళ్లుగా మా భూముల్ని పండించుకుంటున్నాడు.

నా అత్త మావలు కొడుకుని చంపేశాడని భయంతో నన్ను నా పిల్లల్ని పట్టణానికి తీసుకుని పోయారు. ఈ మధ్య అత్తమావ చనిపోయారు. మిగిలింది నేను నా పిల్లలు పిల్లల్ని నా చెల్లెలికి అప్పగించి ఇక్కడికి వచ్చాను.

నా భర్తను చంపిన వాడిని వదలను. విమల ఉద్వేగంతో చెప్పింది. పోస్ట్‌మాస్టర్ ఆమె వైపు జాలిగా చూశాడు.

ఖూనీ చేసినట్టు ఒప్పుకున్న ఏలేసుగాడు రేపోమాపో విడుదలై వస్తాడు. గ్రామంలో ఉండే పోస్ట్‌మాస్టర్ చనువుగా విమలకు చెప్పాడు. ఆ మాటలను విని నిట్టూర్చి నాభర్తను చంపింది ఆ నల్లకొండే. వాడు శిక్ష అనుభవించలేదు. హత్య చేయని వాడు డబ్బుకోసం జైలుకు పోయాడు. ఆ కేసును తిరగదోదిద్దామని ఎంత ప్రయత్నించినా కుదరడంటున్నారు లాయర్లు. నా భర్తను చంపి మా భూముల్ని లాక్కుని మమ్మల్ని ఊరు నుంచి గెంటించి నాలుగేళ్లుగా మా భూముల్ని పండించుకుంటున్నాడు. నా అత్త మావలు కొడుకుని చంపేశాడని భయంతో నన్ను నా పిల్లల్ని పట్టణానికి తీసుకుని పోయారు. ఈ మధ్య అత్తమావ చనిపోయారు. మిగిలింది నేను నా పిల్లలు పిల్లల్ని నా చెల్లెలికి అప్పగించి ఇక్కడికి వచ్చాను. నా భర్తను చంపిన వాడిని వదలను. విమల ఉద్వేగంతో చెప్పింది. పోస్ట్‌మాస్టర్ ఆమె వైపు జాలిగా చూశాడు.

విమలా మేమంతా నల్లకొండ వలన నష్టపోయిన వాళ్లమే. మా రెండు తోటలు వాడే అమ్ముకున్నాడు.

వాడితో తగవుపడి ఏచెయ్యో కాలో కోల్పోవడమెందుకు అని వదిలేశాం. నీవు ఆడదానివి వాడితో ఎలా పోరగలవు. ఫ్యాక్షనిస్టులతో పోరు నీకు మంచిది కాదు.

విమల సన్నగా నవ్వి అక్కడే ఉన్న ఫోన్‌లో సెంట్రల్ జైలు జైలర్‌తో మాట్లాడింది.

ఏలేసు ఎప్పుడు విడుదలవుతున్నాడు? రేపేనా సార్ తప్పకుండా వచ్చి కలుసుకుంటాను చెప్పి రిసీవర్ పెట్టేసింది. అది విని పోస్ట్‌మాస్టర్ అవాక్కయ్యాడు.

నల్లకొండకు తెలిసిది ఊళ్లోకి వివల వచ్చి అక్కడక్కడ పంచాయతీ పెడుతోందని. తన భూమి తనకెలా రాదో చూస్తానంటోందని పగలబడి నవ్వాడు.



అలా చెవి కోసిన మేకలా ఊరంతా కలియ తిరిగమను. ఎవడైనా విన్నవరకే ఒక్కడు సాయం చేయడు. ఒక ఆడుది వచ్చింది. కనుకనే వదిలేస్తున్నా లేకుంటే దాన్ని అడ్డంగా ఊరిమధ్యలో నరికేయను అని పండ్లు పటపటకొరికాడు.

అక్కడికి మూడు రోజుల తరువాత నల్లకొండ ఇంటి వద్ద అతడి అనుచరులతో సమావేశమయ్యాడు. మన ఏలేసు నిన్న విడుదలయినాడు ఆడిని తీసుకురావడానికి జీపు పంపాను. వాడు ఆ విమలతో కలిసి వెళ్లాడట.

ఏందిరా కథ అడ్డమయ్యింది. ఆ విమలకు మొగుడు చచ్చినా బుద్ధిరాలేదు. ఏలేసును కొనేసి ఆడితో తాను ఆ ఖూనీ చేయలేదు. మా నల్లకొండ చేశాడని తిరిగి కోర్టులో చెప్పిస్తాదా? అనుచరులు అయోమయంగా చూస్తునానరు.

ఏమీ పాలుపోలేదు.

ఏలేసు భార్యాపిల్లలు ఇక్కడే ఉన్నారు. ఎందుకయ్యా తలబాదుకోవడం వాడు మనకు వ్యతిరేకంగా ఏదో ఒకటి చేస్తే మనకి తెలుస్తుంది కదా! అప్పుడు చూద్దాం తోక జాడిస్తే ఏలేశును లేపేద్దాం.

అనుచరుల మాటలకు నల్లకొండ మౌనం అయిపోయాడు.

పోలీసు బందోబస్తుతో విమల వచ్చింది. ఆమె వెనుక ఏలేసు దిగాడు. దండోరా వేయబడింది.

విమల భర్త హత్య జరిగాక ఆమె కుటుంబం నాలుగేళ్లుగా గ్రామం వదిలి పట్టణం వెళ్లిపోయారు. ఆమెకున్న ముప్పై ఎకరాల భూమిని నల్లకొండ పండిస్తున్నాడు. ఇక నేటి నుంచి విమల తన స్వాధీనంలోకి తీసుకుని సేద్యం చేయించుకుంటుందని దండోరా వేయబడింది.

నల్లకొండ విని పిడికిళ్లు బిగించాడు. అక్కడ పోలీసులు భారీగా ఉండటంతో మనస్సు చంపుకున్నాడు. టముకు వద్దకు నల్లకొండను పిలిచాడు పోలీసు పెద్ద.

నల్లకొండ తన అనుచరులతో వెళ్లాడు.

నీవేనా ఊరిపెద్దవు. నీవు నిన్నటి వరకు విమల భూముల్ని సేద్యం చేశావు. నేటి నుంచి వాటి వైపుకు పోవద్దు. నీకేమైనా ఆబ్జక్షన్ ఉందా? అడిగాడు.

ఊరంతా గుమికూడి చూసింది.

కాగితాల మీద రాసుకోని ఒప్పందం సార్ అందుకే వదిలేస్తున్నా ఆమె వచ్చి అడిగితే పువ్వుల్లో పెట్టి ఇచ్చేద్దును. ఇలా పోలీసులతో వచ్చింది. అదే బాధగా ఉంది నా మనిషిని తనవైపుకు లాక్కుంది.

ఇంత వరకు ప్రశాంతంగా ఉన్న గ్రామం ఈమె ఏదో చేయడానికి వచ్చినట్టుంది మాకు ఈమె నుంచి రక్షణకావాలి తెలివిగా మాట్లాడాడు నల్లకొండ.

అయ్యా నల్లకొండకు కాదు రక్షణ నాకు కావాలి. నేను విమలమ్మ వైపు వెళ్లాను.

నా మీద కసితో నల్లకొండ ఉన్నాడు.

అతడి అనుచరులు పదిమంది నుంచి నాకు రక్షణ కావాలి. ఈ నల్లకొండ నన్ను తన చేతులతో చంపడు అని పోలీసు పెద్ద కాళ్లమీద పడ్డాడు ఏలేసు.

నల్లకొండ ఆశ్చర్యంగా చూశాడు. నేనేమీ చేయలేనా? అని గొణుక్కున్నాడు.



ఏలేసుకు ఎలాంటి హాని కలిగినా అని పదిమంది అనుచరులు పోలీసులు తయారు చేసిన పత్రంపై సంతకాలు చేశారు. అలా చేయకతప్పింది కాదు.

రోజూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంతకాలు చేయాల్సిందిగా పోలీసులు కండిషన్ పెట్టి వెళ్లిపోయారు.

నల్లకొండ మండిపడ్డాడు.

గ్రామం మధ్యలో నేనేమీ చేయలేను అని పేలిన ఆ ఏలేసు ను వదల కూడదు అని పిడికిలి బిగించాడు.

మరుసటిరోజు ఉదయం పదిమంది అనుచరులు జీపులో పోలీస్ రాణాకు వెళ్లారు. వాళ్లు రాణాలో ఉండగానే ఏలేసును నల్లకొండ పొలాల్లో చంపేశాడని పోలీసులకు ఫోన్ వచ్చింది. అక్కడే ఉన్న పదిమంది నల్లకొండ మనుష్యుల్ని సెల్‌లోకి నెట్టారు.

నల్లకొండ కోసం గ్రామానికి వెళ్లారు.

అతడు నింపాదిగా కూర్చున్నాడు. ప్రత్యక్షంగా హత్యను చూసినవారు లేరు.

పొలంలో ఏలేసు తీవ్రగాయాలతో పడుంటే అతడిని గ్రామస్థులు రక్షిద్దా మని చేతుల మీద తీసుకువస్తుంటే నల్లకొండ కుట్రకు బలయ్యాను పదేపదే కలవరించి చనిపోయాడు.

ఈ విషయాన్ని చెప్పారు పోలీసులకు.

నల్లకొండను అరెస్ట్ చేసి జీపెక్కించారు. నేను చంపినట్టు ఎవరైనా చూశారేమో చెప్పండి అని గంగవెర్రులెత్తాడు నల్లకొండ.

అల్లంత దూరం నిలబడి చూసింది విమల ఆమె ప్రక్క బ్రాంచి ఓ పోస్టుమాస్టరున్నాడు.

నేను వేసిన వలలో ఎలా చిక్కాడో ఐదెకరాలు ఇస్తానంటే ఏలేశు నామనిషి అయ్యాడు. పొలాల్లో ఉన్న ఏలేసును ఎవరితోనే చంపించాడు నల్లకొండ. చస్తూ బాగానే ఏలేసు చెప్పాడు.

సన్నగా నవ్వింది.

పోస్ట్‌మాస్టర్ అవాక్కయి విన్నాడు.

ఫ్యాక్షనిస్టుల కథలు ఇలా మాస్టర్ ప్లాన్లతో ముడిపడి ఉంటాయి. విమలలో ఫ్యాక్షనిస్టు కదలాడాడు.

నా భర్తను చంపించి వేరేవాడిని ఖూనీకోర్‌గా చూపాడు నల్లకొండ. ఇప్పుడు ఏలేసు హత్యతో సంబంధం లేకపోయినా నల్లకొండ ఇరుకున్నాడని తెరలు తెరలుగా నవ్వింది.

రచన : యర్నాగుల సుధాకర్‌రావు
ఆముదాల వలస, శ్రీకాకుళం జిల్లా
9985265313

# అమ్మలగన్నయమ్మ శ్రీకోటదుర్గమ్మ



**ఎక్కడ ఆధ్యాత్మిక శోభవెల్లి విరుస్తుందో, అక్కడ మంచి సంస్కృతికి ఆలవాలమ్మై, మనుషుల నడుమ కుల మత బేధాలు సమసిపోతాయ నేందుకు శ్రీకాకుళం జిల్లా ఓ నిదర్శనం. కళింగసామ్రాజ్యంలో కీస్తు పూర్వం నుంచే జైన, బౌద్ధాలు శాంతి కుసుమాలను విరబూయిస్తే, శైవ- వైష్ణవ మతాలు ఆధ్యాత్మిక సుగంధాలు వెదజల్లాయి. అందునా బల రాముడే తన నాగలి నాటి పైకి ఉబికించిన నాగావళి నది ఓ వైపు, వేగావతి, సువర్ణముఖి, జంఝావతి నదుల సంగమంతో పునీతమైన నేలలో, ప్రకృతి అందాల నడుమ, కొండకోనల మధ్య భక్తి పరిమళాలలొ, ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవంగా భాసిల్లుతున్న శ్రీ కోటదుర్గమ్మవారి నిజరూప దర్శనంతో ఈ నెల 10న దసరా ఉత్సవాల ప్రారంభ నేపధ్యంలో సూర్య దినపత్రిక ప్రత్యేకంగా అందిస్తున్న కథనం ఇది...**

రాజులు, సరాజులు, భోగసులైతే ప్రజలే కాదు... వారికి ఆరాధ్యదేవతలు సహితం పూజలందు కోకుండా పోతారన్నది నానుడి... అయితే కోటలో కొలువైన దేవత ప్రజల ముందుకు రావటంతో, జనం తామే వారసులుగా ఆల యాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసుకోవటంతో పాటు అమ్మలగమ్మ మాయమ్మ అని అంటూ శక్తి రూపిణిని వేనోళ్ల కొలుస్తున్నారు. శక్తి స్వరూపిణిగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఈ ప్రాంత ప్రజల జీవితాలలో కోటదుర్గగా భాగమై పోయింది. శ్రీకాకుళం జిల్లా, పాలకొండ డివిజన్ కేంద్రం లో నాగావళి తీర ప్రాంతంలో నాటి రాజులు, జమిందార్ల పాలనలకు చారిత్రక వారసంపదగా నిలుస్తూ, ప్రజా క్షేత్రంలో పూజలందుకుంటున్న శ్రీ కోటదుర్గమ్మ ఆలయంపై ప్రత్యేక కథనం.

## కోటలు శిధిలమైనా..

కళలకు కాణాచిగా, భిన్న సంస్కృతికి నెలవైన కళింగ సీమను పాలించిన రాజుల రాజ్యాలుపోయినా, జమిందారుల కోటలు శిధిలమైపోయినా... పాల కుల ప్రాభవం కోల్పోయినా ఈ ప్రాంత జనాళి ఆదరణతో వారి కష్టాలు కన్నీళ్లు, సుఖ సంతోషాలలో భాగమైంది పాలకొండలో వేంచేసి ఉన్న శ్రీ కోటదుర్గ అమ్మవారు. పాలకొండ పరగణాన్ని పరిపాలించిన జమిందారీల కోటలో నిత్యపూజలం దుకున్న దుర్గమ్మ, జమిందారుల వారసుల మధ్య జరిగిన వారసత్వ గొడవలు చివరకి బ్రిటీష్ పాలకుల చేతిల్లో జైలుపాలు కాగా ఆలనాపాలనా లేక కోటలు శిధిలమైపోయాయి. ఒకప్పుడు ధూపదీపనైవేద్యాలతో వెలుగొందిన కోటలోని దుర్గమ్మకు స్థానికులే పొదలను దాటుకుంటూ అమ్మారిని పసుపు కుంకుమల తో అలంకరించడం ఆర్భించారు. అర్చకత్వం కూడా లేని పరిస్థితిలో కోటతో పాటు తన ప్రాభవాన్ని కోల్పోయింది అమ్మ ఆరోజులలో..

## పూర్వవైభవానికి కృషి

ఈ క్రమంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చే రోజులలో 1947 ప్రాంతంలో సమీప ఒడిస్సా నుంచి వ్యక్తిగత పనులపై పాలకొండ వచ్చిన దుర్గా ఉపాశకుడు కృష్ణ వల్లభదాసు అనే వ్యక్తి తిరిగి వెళ్లే క్రమంలో చీకటి పడటంతో కోట ఉండే ప్రాంగణంలో నిద్రించారు. అర్ధరాత్రి వేళ దుర్గ మ్మ ఆతని కలలో కనిపించి, కోట శిధిలాల మాటున తానున్నానని, తనని బైటకు తీసుకువచ్చి నిత్య పూజలందించాలని ఆదేశించింది. ఉలిక్కిపడి లేచి కృష్ణవల్లభదాసు వేకువనే తన తొలిసంధ్య కార్యక్రమాలను పూర్తి చేసుకుని, ఉదయాన్నే పాలకొండలోని గ్రామ పెద్దలను కలసి అమ్మతనకిచ్చిన ఆదేశాల గురించి చెప్పారు. కోటలో అమ్మవారు కొలువై ఉన్న విషయం వినటమే గానీ ఏనాడూ చూడని వాళ్లు కూడా ఆసక్తిగా అమ్మను బైటకు తీసుకువచ్చే పనిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. అప్పటికే కోట పూర్తిగా శిధిలమై, కనీస ఆనవాళ్లు కోల్పోయి, చిట్టడవిని తలపించేలా తయారైన ఈ ప్రాంతాన్ని స్థానికుల సహకారంతో కొన్నాళ్ల పాటు శిధిలాలను తొలగించడం ప్రారంభించారు. ఎట్టకేలకు దాసుగారి కృషి ఫలించింది. శిధిలమవుతున్న గర్భాలయంలో చిరునవ్వులు చిందిస్తున్న దుర్గమ్మ సాక్షాత్కరించింది. ఈప్రాంతానికి వెళ్లే మార్గం కూడా ఏర్పాడింది. ఈ ప్రాంతాన్ని పూర్తిగా పరిశుభ్రపరచి, దుర్గమ్మకు దూప, దీప, నైవేద్యాలందించి జనక్షేత్రంలోకి తీసుకు వచ్చారు కృష్ణ వల్లభదాసు. ప్రజల కోరిక మేరకు ఆయన అమ్మవారికి అర్చకుడిగా సేవలందిస్తూ, ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.



## గిరిజనంలో హర్షాతిరేకాలు

ఒకప్పుడు గిరిజన జమిందారుల ఆరాధ్యదేవతగా ఉన్న దుర్గమ్మ మళ్లీ వచ్చిందన్న వార్త దావనంలా వ్యాప్తి చెందటంతో కొండకోనల్లోని గిరిజనులు అమ్మకు తమదైన తీరుగా వారి సంప్రదాయాలలో కొలవటం ప్రారంభమైంది. నాటి నుంచి ఈ ప్రాంత ప్రజలు తమ తొలిపంటలో కొద్ది భాగాన్ని, తోటల్లోని పళ్లని, చెట్లకు విరబూసిన పూలని, వ్యాపారంలో తొలి బోణీని ఇలా అమ్మకు సమర్పించడం ఆనవాయితీగా మారిపోయింది. చేపట్టే ఏ పనైనా అమ్మని నమ్ముకుని ప్రారంభిస్తే, ఇట్టే పూర్తవుతుందన్న నమ్మకం ప్రబలింది.

## ప్రతిపైసా ఆలయ ఉద్ధరణకే

జీర్ణమైపోయిన ఆలయం గ్రామస్తుల సహకారంతో ఆలయం పూర్తి గావించిన ఆయన పరమపదించడంతో ఆ వారసత్వాన్ని ఆతని కుమారుడు కృపాసింధు దాస్ కొనసాగించారు. కృపాసింధుదాస్ నేతృత్వంలో భక్తులిచ్చే ప్రతి పైసా ఆలయంకోసమే వెచ్చించడంతో మరింత అభివృద్ధి చెందింది. దసరా వేడుకలు వైభవోపేతంగా నిర్వహించడం ప్రారంభమైంది.

## దేవాదాయ శాఖతో మరింత అభివృద్ధి

ప్రస్తుతం ఆలయాన్ని దేవాదాయశాఖ ఆధీనం చేసుకున్నప్పటికీ అభివృద్ధి మరింత ముందుకు సాగింది. పాత ఆలయస్థానంలో సరికొత్త సువిశాల ఆలయాన్ని నిర్మించారు. ప్రధానాలయం, విశాల ఆలయ ప్రాంగణం, అలయగోపురు, ధ్వజస్థంభం, అమ్మవారి ఉత్సవ మూర్తులను లక్షలాది రూపాయలు వెచ్చించి భక్తులే అమ్మపై ఉన్న తమ నమ్మకాన్ని చాటు కున్నారు. ఇక జిల్లా పరిషత్ నిధుల నుంచి కార్యాలయ భవ నాలు, ప్రాంగణంలో కళ్యాణ మండపం తదితర నిర్మాణాలు జరిగి భక్తులకు మరింత వసతికి సౌలభ్యమయ్యాయి.

## నిజరూపమే ప్రత్యేకం

దసరా వచ్చిందంటే, అక్కడి వాతావరణమే మారిపోతుంది... కోటలో కొలువైన దుర్గమ్మ తన నిజరూపాన్ని చూపడంతో ప్రారంభమయ్యే ఉత్సవాలు పది రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో మరింత ఆహ్లాద పరుస్తుంది. ఇక్కడ జరిగే దసరా వేడుక మరో సంక్రాంతి ఈ ప్రాంతానికి తీసు కొస్తుంది. దసరా జరిగే రోజులన్నీ ప్రతి ఇల్లు, కొత్త అల్లుళ్లు, కోడళ్లు, చుట్ట పక్కాలు, బంధు మిత్రులతో హడావిడికి అంతే ఉండదు. దేశ, విదేశాలలో ఎక్క డున్నా దసరా సమయానికి ఇక్కడికి చేరుకునేలా ముందస్తుగనే ప్రణాళికలు సిద్ధం చేసుకోం టారంటే అమ్మ వారికెంత ఆరాధ్యదేవతో అర్థం చేసుకోవచ్చు. పండుగ అన్ని రోజులు చిన్నా పెద్ద అంతా అమ్మ సేవలో తరించి ఆమె ఆశీస్సులం దేందుకు అడుగడుగునా తాపత్రయ పడతారు. స్వచ్ఛంధంగా సేవలందించేందుకు సిద్ధపడతారు. అతి సామాన్యుడు సైతం భక్తిపారవశ్యంతో తన అను నిత్యం అమ్మని దర్శిస్తే కానీ తన దైనందిన జీవితాన్ని ప్రారంభించడిక్కడ.

## దసరా నవరాత్రుల సందడి

దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయం విద్యుత్ దీపాలంకరణలతో దేదీప్యమానంగా వెలగిపోతుంది. నిత్య పారా యణలు, శాస్త్రీయ సంగీత కచేరీలతో పాటు తెలుగు జాతి వారసత్వ సంపదగా నిలచిన హరికథలు, బుర్రకథలు, పౌరాణిక నాటకాలుతో పాటు సినీ సంగీత విభావరి ఇలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరిస్తాయి.

## *బిందె దీపాలు, ఘటాలు, వేషాలు*

పదిరోజుల పాటు భ క్త జనాళి ఇతర ప్రాంతాలకు భిన్నంగా ఈ ఆలయం లో ఘటాలు, బిందెలతో దీపాలు మనకు దర్శనమిస్తాయి. ప్రతి ఆదివారం, గురు వారాలలో అమ్మవారి మొక్కుబడులు తీర్చుకునేందుకు వారాల పేరుతో ప్రత్యేక ఉత్సవం జరుపుకోవటం ఈ ప్రాంత ప్రజల ఆచారం. అమ్మవారి వేషధా రులైన వ్యక్తులు డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తుండగా, మహిళలు నెత్తిన అమ్మకు సమర్పించే ఘటాలను పెట్టుకుని సాగుతారు. పులివేషాలు, గరడీలు ఈ కోలాహలంలో ప్రత్యేక ఆకర్షణలుగా కనిపిస్తాయి. ఈ ఉత్సవంను నాటి గిరిజన జమిందారీకి గుర్తుగా గిరిజన సవర తెగల సంప్రదాయ నృత్యం తోనే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తు, కొనసాగుతోంది.

మహిళలదే హడావిడి

దసరా 10 రోజుల ఉత్సవాలతో అమ్మవారి ఆలయంలో మహిళల హడావిడి అంతా ఇంతా కాదు. ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు ఇలా అన్ని ఆలయ ప్రధాన అర్చకుడు దార్లపూడి దుర్గా ప్రసాద శర్మ సారధ్యంలో జరుగుతాయి. 10 రోజుల పాటు విశేష పూజలందుకున్న దుర్గమ్మ ఉత్సవ మూర్తిటడ చివరిరోజున తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పొరుగున ఉన్న ఒడిస్సా, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో వివిధ ప్రాంతాలలో ఉన్న వారంతా ఈ ఉత్సవాలలో పాల్గొనటం విశేషం. లో కోయ నృత్యాలు, సాముగరడీలు, బుట్టబొమ్మలు, కోలాటాలు, విచిత్ర వేషధారణలు వీటిని మించి సంస్కృతి ప్రతిబించేలా బళ్ల వేషములు ఇక్కడ చూడొచ్చు. ఈ ఏడాది సెప్టెంబర్ 21న కోటదుర్గమ్మ దసరాఉత్సవాలు ప్రారంభమై 31తో ముగుస్తాయి.

## ఎలా చేరాలంటే...

అలాగే పార్వతీపురం- శ్రీకాకుళం లకు మధ్యగా ఉన్న ఈ ఆలయం ఉంది. దీనికి రైలు, బస్సు మార్గాలున్నాయి. రాష్ట్ర రహదారి విశాఖపట్నం నుంచి విజయనగరం, రాజాం మీదుగా 120 కిలోమీటర్లు నేరుగా ప్రయాణించి చేరుకోవచ్చు.

**- ఎం. శ్రీధర్,**
**పాలకొండ**



# దసరా వచ్చిందయ్యా... సరదా తెచ్చిందయ్యా..



**దసరా అంటేనే సరదాలు, సంప్రదాయాలు, ఆటపాటలు, వినోదాలు మేళవించిన పండుగ. అందుకే దసరా వచ్చిందయ్యా...సరదా తెచ్చిందయ్యా..అంటాడో సినీ కవి. పది రోజుల పాటుదేశవ్యాప్తంగా సంతోష సంభ్రమాలతో జరుపుకునే పండుగ. దసరా వేషాలు ప్రత్యేక ఆకర్షణ. ఇక పులివేషాలు సరేసరి. చెడు మీద మంచి సాధించే విజయమే విదయదశమి. దసరా నవరాత్రుల్లో అమ్మవారిని వివిధ రూపాలలో కొలుస్తారు. ఆ రూపాలన్నీ ఆయా విజయాలను సూచికలు. దుర్గాదేవిని తొమ్మిది రోజుల పాటు కొలచిన భక్తులు విజయదశమితో ముగింపు పండుగకు ముగింపు పలుకుతారు. మన దేశంలోని పలు రాష్ట్రాల్లో దసరా పండుగను ఎలా జరుపుకుంటారో తెలియజేసే ప్రయత్నమే ఇది.**

దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన మహిషాసురుడు.. మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదే వుని గూర్చి వేల సంవత్సరాలు ఘోరతపస్సు చేశాడట. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావా లో కోరుకో అన్నాడట. అప్పుడు మహిషాసురుడు .. ,నేను అమరుణ్ణి కావాలని వరం కోరాడట. అప్పుడు బ్రహ్మదేవుడు మహిషాసురా.. ప్రకృతి విరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం.మరే వరమైనా కోరుకో అన్నాడట. అప్పుడు మహిషా సురుడు విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసు-రుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల.. ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,..పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు అని కోరుకున్నాడట. బ్రహ్మ దేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధానమ య్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతల్తో ఘోరమైన యుద్ధమి చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేప ట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖ ముగా, విష్ణు తేజము బాహువులు గా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనం గాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషా సురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. ఈ భీకర పోరులో దేవిచేతి లో మహిషాసురుడు హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సరహ రించిన దినము దసరా పర్వదినంగా ప్రజలచే కొనియబడింది.ద

## దశరాత్రులు అంటే

దశరాత్రులు అంటే పది రాత్రులులు అని అర్ధం. ఈ దశ రాతలు అనే పదం రూపాంతరం చెంది దసరా అని వ్యవహరించబ డుతోం ది. ఈ పండుగ శరత్కా లంలో వస్తుంది, కాబట్టి శరన్నవరాత్రులు' అని కూడా అంటారు. శరన్న వరాత్రులు అనగా తొమ్మిది రోజులు. చివరి రోజూఅయిన ' దశమి' తిధితో కలుపుకొని మొత్తం పది రోజులు కలిసి దసరా పం డుగ అవుతుంది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు (దశమి రోజు కూడా పూజిస్తారు) అమ్మవారిని ప్రత్యేకముగా పూజిస్తాము. కాబట్టి వీటిని దేవి నవ%ా% రాత్రులు అని కూడా అంటారు. ఆశ్వ యుజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ నవమి దాకా దుర్గ, లక్ష్మీ, సరస్వతీ స్వరూ పిణీ అయిన దేవి పూజను మోక్షం కోరెవారంతా చెయ్యాలని పెద్దలు చెబుతున్నారు కాని ఇలాగ తొమ్మిది రోజులు అమ్మవారిని పూజించలేని వారు, కనీసం ముఖ్యమైన నాలుగు రోజులు ఆ తల్లిని పూజిస్తే పూర్తి అనుగ్రహాన్ని పొందుతారు.

### సకల శుభప్రదాయకమైన పర్వదినం

.విజయదశమి అంటే కేవలం దుర్గామాతను కొలిచే ఉత్సవం మాత్రమే కాదు. సకల శుభప్రదాయకమైన పర్వదినం. అనే కానేక శుభకార్యాలు.. కార్యరూపం దాల్చిన విజయవంతం అయిన శుభ ఘడియలు విజయదశమి పర్వదినం నాడే అని చారిత్రక పౌరాణిక ఉదంతాలు మనకు తెలియజెబుతాయి. వ్యక్తిత్వ గుణధా ముడైన రాముడు.. దుర్లక్షణాలకు దుర్గుణాలకు దశముఖ ప్రతీకగా ఉన్నటు వంటి రావణుని సంహరించిన సుముహూర్తం కూడా విజయదశమి నాడే. అందుకు గుర్తుగానే.. విజయదశమి పర్వదినం నాడు దేశవ్యా ప్తంగా రావణ సంహారాన్ని ఎంతో వేడుకగా నిర్వహిస్తారు. అజ్ఞాత వాసంలో నిద్రాణంగా ఉండిపోయిన తమ లోని శక్తులను పునరుజ్జీ వింపజేయడానికి ప్రతీకగా.. పాండవ వీరులు దాచిఉంచిన ధనుర్బా ణాలను తిరిగి చేపట్టి.. శత్రుభీకరమైన సమర సింహ నాదాలతో ఉత్తర గోగ్రహణాన్ని నెగ్గిన రోజు కూడా ఇదేనంటారు. అందుకే వారు ఆయు ధాలను దాచి ఉంచిన శమీవృక్షం పూజ కూడా ఇవాళ విశిష్టతల్లో ఒకటి. అంతేకాదు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం దశమినాటికి శ్రవ ణా నక్షత్రం కలవ డమే విజయవంతమైనదని పురాణాలు చెబుతాయి. ఇతరత్రా పట్టింపులు ఏమీ లేకుండానే విజయదశమి పర్వదినంనాడు ఏ కార్యాన్ని ప్రారంభించినా అందులో విజయం తథ్యం అని పెద్దలు చెబుతారు.

### నవరాత్రుల్లో ఈ నాలుగు రోజులు

అమ్మవారి జన్మ నక్షత్రం మూల. కాబట్టి ఆ రోజున తల్లిని మహా సరస్వతిగా భావించి అర్చించుకోవాలి. దుర్గాష్టమి రోజు..ఇది దుర్గమాసుర సంహారం చేసిన రోజు కాబట్టి దుర్గా దేవిగా తల్లిని అష్టమి తిధి నాడు పూజించాలి. మహర్నవమి రోజు.. లోక కాంటకుడైన మహీషాసురుణ్ణి వధించిన జనని మహిష మర్దినిగా వెలసిన రోజు కావున నవమి తిధినాడు దుర్గమ్మని మహిషాసుర మర్దినీ దేవిగా అర్చిచించుకోవాలి. ఇదే రోజు ఆయుధ పూజ కూడా చేసుకోవాలి.

(మిగతా 9వ పేజీలో)

( 8వ పేజీ తరువాయి)



## దేవి నవరాత్రుల్లో ఆఖరి రోజు

దశమి అదే విజయ దశమి. అంటే, ఆశ్వయుజమాసంలో శు క్లప క్షంలో వచ్చే దశమి తిథి రోజు నక్షత్ర దర్శన కాలం (సాయంత్రం) ఏదైతే ఉందో, ఆ కాలానికి విజయము అని పేరు. మన కోర్కెలని తీర్చి అన్ని పనుల్లో విజయాన్ని ప్రసాదించే ఆ కాలం పేరు మీదుగానే దశమి తిథి కి విజయ దశమి అనే పేరు వచ్చిందని పండితులు అంటారు. ఈ దశమి తిథికి విజయదశమి అనే పేరు రావటానికి మరొకకార్ణం కూడా ఉ ందని విజ్ఞ లు చెప్తారు. ఆదిశక్తి స్వరూపిణి అయిన దుర్గా దేవి చండీరూపములో నవమి తిథి రోజు మహిషాసురుణ్ణి వధించింది, కాబట్టి దాన్ని మహర్నవమిగాను, తచ్ఛిహ్నంగా విజయోత్సవం జరుపుకుంది. మరూనాటి దశమి రోజు కాబట్టి ఆ దశమి, విజయద శమి అని ప్రసిద్ధ పొందటం జరిగింది. ఈ విజయదశమి రోజు విజయ కాలంలో అంటే సాయంకా లంలో, తమకి, తమ కుటుంబానికి క్షేమం కల గాలని, తమ పనుల్లో విజయం లభించాలని కోరుకునే వారంతా, 'అపరాజిత' దేవిని పూజిం చాలని పూరాణంలో చెప్పబ డింది. దాని ప్రకారం ఉ త్తరభారత దేశంలో విజయ దశమి నాడు అమ్మ వార్నీ అపరాజిత దేవిగా కోలుస్తారు. అపరా జిత అంటే పరాజయం లేనిది, నిత్యవిజయ రూపిణీ అని అర్థం. ఈ విధముగా దశ మికి విజయదశమి అనే పేరు వచ్చిందని పండితు లంటారు. అందకే నవరాత్రుల్లో అమ్మవా రిని పూజించ సాధ్యం కాని వారు పైనాలుగు రోజుల్లో దేవిని పూజిస్తే సకల శుభాలు కల్గుతాయి.

### జమ్మి చెట్టు ప్రాధాన్యత

దసరా రోజుల్లో జమ్మి చెట్టుకు లభించే ప్రాముఖ్యత ఈనాటిది కాదు. ప్రాచీన కాలం నుంచీ వుంది. ఇనుము ఇంకా అందుబాటులోకి రాని రోజుల్లో ఏ పరిక రాన్నయినా రాయి లేదా చెట్టు కొమ్మల తోనే తయారు చేసుకునే వారు. అన్ని కొయ్యల్లోనూ జమ్మి కొయ్య గట్టిగా వుంటుంది. అందుకే ఆ సాధనాల తయా రీకీ జమ్మిని వాడే వారు. ఇనుము వచ్చాక అప్పటి వరకు తమకు సాయపడిన జమ్మిచెట్టును పూజించ డం ఆరంభించారు. పురాణ గాథ ప్రకారం పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లే ప్పుడు తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీద దాచుకున్నా రట. ఆది మానవుడి కాలం నుంచి మనిషికి జమ్మిచెట్టుకి గల అనుబంధమిది. ఆ అను బంధంతోనే ఇప్పటికీ పండుగ రోజున జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుని దసరా శు



భాకాం క్షలు చెప్పుకుంటూ వుంటారు.

### ఆయుధ పూజ

దసరా పండుగలో ఆయుధ పూజ ఒక భాగం. ఈ సంద ర్భం గా పూజించే అమ్మవారి చేతిలోని ఆయుధాలనే కాదు ఎందుకంటే దేవతల చేతు ల్లో త్రిశూలం, పాశం, అంకుశం, చక్రం, విల్లు, గద, ఖడ్గం, శూలం...తదితర ఆయు ధాలు దాదాపుగా కనిపిస్తాయి. ఈ ఆయుధాలు శత్రువులను వధించడానికి ఉద్దేశించిన ఆయుధాలుగా భావించడం పరిపాటి. అందుకే దసరా వేడుకల్లో ఆయుధ పూజ ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. ఇక పూర్వం రాజులు శరత్కాలంలో శత్రు రాజుల మీదకు యుద్ధాలకు వెళ్లేవారు. అలా ఆయుధాలను పూజించే కార్యక్రమం ప్రారంభమైంది. అలాగే దసరా సందర్భంగా మల్ల యుద్ధ విద్యల ప్రదర్శన కూడా వుండేది. వీరులను సత్కరించేవారు.

ఈ రోజులలో వృత్తి వ్యాపారాలు చేసుకునేవారు తమ అభివృద్ధికి సహకరి స్తున్న వృత్తి పనిముట్లను, వాహనాలను ఇతర సామగ్రికి కూడా పూజలు జరుపుతారు. ఇక రైతులు కూడా తమ రోజువారి సామగ్రిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే కంప్యూటర్ యుగం అని మనం అనుకున్నా, కంప్యూటర్లను సైతం పూజలో ఉంచి సందర్భాలు అనేకం ఉన్నాయి.



### దసరా వేడుకలో

ఈ రోజులలో వివిధ దేవుళ్ళ వేషధారణ చేసి ఇంటింటికి తిరిగి గృహస్తులు ఇచ్చినది పుచ్చుకోవడం కొందరు వృత్తిగా ఆచరి స్తారు. వీటికి దసరా వేషాలు లేదా పగటి వేషాలు అంటారు. ఇక మారుతున్న కాలంలో కార్పొరేట్ విద్యకు పరిమితమైపోతున్న నేటి తరానికి గత కాలపు తీపిజ్ఞాపకంగా మారిపోయింది. అయ్యవారి గీతాలు. ప్రాథమిక పాఠశాల ఉ పాధ్యాయులు విద్యార్థులను వెంట పెట్టు కొని అందరి ఇళ్ళకు వెళ్ళి మామూలు పుచ్చుకోవడం ఈ సమయంలో వెదు రు కర్రతో చేసి రంగు కాగితాలతో అలంకరించిన బాణాలు సందిస్తూ, ఏదయా మీ దయా మామీద లేదు, ఇంత సేపుంచుటా ఇది మీకు తగునా .. అయ్యవారికి చాలు అయుదు వరహాలు, పిల్ల వాళ్ళకు చాలు పప్పు బెల్లాలు అంటూ రాగయుక్తంగా పాడటం. నాటి విద్యా ప్రాధాన్యతని వివరించడమే కాదు. తమ పాఠశాలకు సహకరించమని కోరే తీరు అమూల్యం.

– సత్యగోపాల్, హైదరాబాద్

# మహిష మర్దనీ...



( 9వ పేజీ తరువాయి)


కూడా గృహస్తులు అయ్యవారికి ధనరూపంలోనూ, పిల్ల వాళ్ళకు పప్పు బెల్లం రూపంలోనూ కానుకలు ఇచ్చేవారు. కార్పోరేట్ కల్చర్ ప్రవేశంతో ఇలాంటివి ప్రస్తుతం కనుమరుగయ్యాయనే చెప్పాలి, ఇక కొత్తగా వివాహం జరిగిన ఆడపడచుని భర్తతో సహా ఇంటికి ఆహ్వానించి అల్లుడికీ కూతురికీ తలంటి తలకు పోసి నూతన వస్త్రాలు కానుకలు ఇచ్చి సత్కరిం చడం కూడా అలవాటే. ఇది కూడా దాదాపు మాయమై పోయింది.

## బొమ్మల కొలువు

తెలుగునాట దసరా సందర్భంగా బొమ్మల కొలువు పెట్టడం ఆనవాయితీ. బొమ్మల కొలువు ప్రాచీన భారతంలోని వ్యవసాయ రంగంతో వున్న సంబంధ బాంధవ్యాలను వ్యక్తీకరించే సాధ నం. పేరుకు తగ్గట్టుగానే బొమ్మల కొలు వులో అనేక రకాల బొమ్మలను కొలువు దీరుస్తారు. ప్రధానంగా వీటిలో పలు రకాల దేవతామూర్తులున్నప్పటికీ వీటిలో పక్షి, జంతు బొమ్మలనూ పెడతారు. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబించించే ప్రతిమలతో బొమ్మల కొలు వును మరింత అందంగా తీర్చిదిద్దు తారు. వీటిలో అధికశాతం చెక్క బొమ్మలే వుంటాయి.

## పలు ప్రాంతాలలో దసరా

దసరా ఉత్సవాలను దేశ మంతా వివిధ రూపాలలో జరవుకుంటారు. మైసూ రు, కలకత్తా, ఒడిషా, తెలంగాణా, విజయ వాడ, ఖానాపూర్లలో ఒక్కో చోట ఒక్కో విధంగా జరువుకుం టారు. ఇవే కాక ఊరి ఊరికీ కొన్ని ప్రత్యేక ఉత్సవాలు జరువుకుంటారు. ఖానాపూర్ మరి యు ఒంగోలులో కళారాలు రూపంలో అమ్మవారిని ఆరాధించి చివరి రోజున ఉత్సవంగా అమ్మవారు వెళ్ళి రాక్షససంహారం చేసే ఘట్టాన్ని ప్రదర్శిస్తారు.



## తెలంగాణాలో పూల పండుగ

పూల పండుగతో తెలంగాణ ఆడపడచులు ఆడిపాడి ఆనందించే కాలమిది. పెత్రమాస నాడు మొదలై దుర్గాష్టమితో ముగిసే బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెలు కళకళలాడుతాయి. రంగు రంగుల పూలతో పేర్చి న బతుకమ్మలు కనువిందు చేస్తాయి. ఆడపడచులు రోజంతా బతుకమ్మలను పేర్చడం, సాయంత్రం బతుక మ్మ ఆడటం.. ఆనందాన్ని పంచుకోవం అరుదైన అనుభవం. ఏడాది పొడుగునా ఎన్ని కష్టాలున్నా ఈ తొమ్మిది రోజులూ తెలంగాణ మహిళలు ఆనం దంగా గడువుతారు. కష్టాలను మరిచిపోతారు. తమ కుటుంబాలు బాగుండాలంటూ బతుకమ్మను వేడుకుంటారు. ఇది సామాన్యుల పండుగ. ఆడంబరాలు లేని అచ్చు మైన జనం వేడుక. బతుకమ్మ పండుగ' తెలంగాణా రాష్ట్రములో ఆశ్వ యుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరువు కుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండగ లేదా సద్దుల పండుగ దస రాకి రెండు రోజుల ముందు వస్తుంది. నవరాత్రి మొదట రోజున బతు కమ్మను పూలతో అలంకరించి తొమ్మిది రోజులు ఒక చోట స్త్రీలంతా చేరి ఆటపాటలు పాడి ఆనందిస్తారు. చివరి రోజున బతుక మ్మను నిమజ్జనం చేసిన తరువాత పండుగ చేసుకుంటారు. ఇది తెలం గాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. ఈ వారం రోజులలో ప్రతి రోజూ చిన్న బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం దాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువా త దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జ నం చేస్తారు. అయితే చివరి రోజు అత్యంత మనోహరంగా ఉం టుంది. గునగ పూలు, తంగేడు, కలువ, మరియు ఇతర రకాల పూలతో బతుకమ్మని తయారు చేస్తారు. ఇందులో గునగ పూలు మరియు తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఈ పూలని జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (తాంబలం) లో వలయాకారంగా, రంగులు మార్చు కుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పళ్లెంలో లేదా తాంబోలంలో పేర్చుతారు, ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను చివ రలు కోసి రంగులతో అద్దిన వాటిని పేర్చు తారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. పేర్చడం అయ్యాక పైన పసు వుతో చేసిన గౌరి మాతను పెట్టి చుట్టు దీపాలతో అలంక రిస్తారు. ఇలా తయారు చేసిన బతకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడవారు పాడుతారు. ఆడవారు వారికి ఉన్న అన్ని రకాల ఆభరణాలను దరించి కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇలా చాలా సేవు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి వుచ్చుకుంటారు. ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం మరియు సత్తుపిండిలను ఇచ్చి వుచ్చు కొని తింటారు. మరవైపు.. దసరా సమయంలో కరీం నగర వాసులు అకాడాగా నిర్వ హిస్తారు.ఇక్కడ గనిలో పనిచేసే కార్మీకులు ఈ పండుగను గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా చేసుకుంటారు. క్షత్రియుల ఆయుధ విన్యా సాలు పోలిన విన్యాసాలను ప్రదర్శించడం ఇక్కడి అలవాటు. ఇక్కడి నెహ్రూ స్టేడియంలో నరకాసుర వధ ఘట్టాన్ని ప్రదర్శించడంతో పం డుగ మొదలౌతుంది. హనుమాన్ అకాడా, దుర్గా అకాడా' ల లాంటి దేవతల రూపాలతో ఇనుప బెల్టు, త్రిశూలం మొదలైన ఆయుధాలను పట్టుకొని విన్యాసాలు చేస్తూ ఊరంతా తిరుగుతూ ప్రజలను ఆనందింప చేస్తారు. కర్రసాము ఈ ప్రదర్శన లో భాగమే. మెదక్ జిల్లా సం గారెడ్డిలో దసరా సందర్భంలో తొమ్మిది రోజులు దేవిని ఆరాధించి చివరి రోజున రావణ కుంభకర్ణ బొమ్మలను దగ్ధం చేస్తారు. ఈ బొమ్మలను వారు బాణసంచాతో తయారు చేసి అగ్ని బాణాలతో దగ్ధం చేస్తా రు.రామ లక్ష్మణ వేషదారులు బాణాలను సంధిస్తారు. ఈ ఉత్సవం మునిసిపల్ గ్రవుండులో నిర్వహిస్తారు.

## ఆంధ్రప్రదేశ్‌లో దసరా సంబరాలు

ఆంధ్రప్రదేశ్‌లో దసరా గురించి ప్రత్యేకించి చెప్పుకోనక్కర్లేదు. ప్రతి జిల్లాలో ఈ పండుగను కులమతాలకు అతీతంగా ఘనంగా జరువుకుం టారు. ఆరోజున అందరూ పూజించేది అమ్మవారిని. జమ్మి చెట్టు వద్ద కూడా భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. సాయంత్రం రావణ వధ దసరా ప్రత్యేక ఆకర్షణ. పది తలల రావరాసురుడు భారీ బొమ్మను బాణాలతో ఎక్కుపెట్టి కాల్చడం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆనందాలు, సరదాలు దసరా పండుగ వేడుకలలో ఒక భాగం. ఊరి ఊరికీ కొన్ని ప్రత్యేక ఉత్సవాలు ఉంటాయి. ఉదయం పూట పండగ వాతావరణం అంత కళగా అనిపించదు కానీ సాయంత్రం పూట పండగ వాతావరణం కోలాహలంగా, సందడిగా ఉంటుంది.

## విజయవాడ భేతాళ నృత్యం

విజయవాడలోని ప్రధాన ఆలయాలలో బెజవాడ కనక దుర్గమ్మ ఒకటి. ఇది ఆంధ్ర రాష్ట్రం అంతటా ప్రాముఖ్యం ఉన్న ఆలయం. నవరాత్రి తొమ్మిది రోజులు వైభవంగా ఉత్సవాలు నిర్వహించి విజయదశమి నాటికి కృష్ణా నదిలో తెప్పోత్సవం చేస్తారు. ఈ ఉత్సవంలో అమ్మవారు తెప్పపై మూడు సార్లు ఊరేగి భక్తులకు దర్శనమిస్తుంది. తర్వాత విజయవాడ నగర పోలీసులు అమ్మవారిని పాతబస్తిలో ఉరేగిస్తారు. దసరా సందర్భంలో చివరి రోజు ప్రభలు ఊరేగింపుగా వస్తాయి. ఈ ప్రభలలో భేతాళ నృత్యం ప్రదర్శిస్తారు. ఈ భేతాళ నృత్య ప్రదర్శన విజయవాడ ప్రత్యేకత.

## వీరవాసరం ఏనుగుల సంరంభం

పశ్చిమ గోదావరి జిల్లా వీర వాసరంలో దసరా సమయంలో సుమారు వంద సంవత్సరాల నుండి ఏనుగు సంబరాలు జపడం అలవాటు. దసరా మొదటి రోజున ఏనుగుగుడి లో భేతాళుడిని నిలబెడతారు. **(మిగతా 11వ పేజీలో)**





# మహిష మర్దనీ...



(10వ పేజీ తరువాయి)

భేతాళుడంటే వయసైన బ్రహ్మచారి. తొమ్మిది రోజులు భేతాళుడు అమ్మవారి పూజలు నిర్వహిస్తాడు. ఈ తొమ్మిది రోజులు భేతాళుడు నియమ నిష్టలను ఆచరిస్తాడు. మొదటి రోజునుండి నూరు సంవత్సరాల క్రితం వెదురు కర్రలు గడ్డి కొబ్బరిపీచుతో చేసిన ఏనుగును నూతనంగా అంబారీతో అలంకరిస్తారు. తెల్లని వస్త్రానికి రంగుల లతలు, కాగితం పూలు, తగరంతో అలంకరణలు చేసి అంబారీ చేస్తారు. నూతనంగా చిన్న ఏనుగును తయారు చేసి అలంకరించి చివరి రోజున బోయిలచే ఊరేగింపుగా తీసుకు వెళతా రు. ఈ ఊరేగింపులో పిల్లలను ఏనుగు కింద నుండి దాటిస్తా రు. అలాదాటిస్తే పిల్లలు రోగ విముక్తులై ఆరోగ్యంగా ఉంటారని విశ్వసిస్తారు. రాత్రి ఆరు గంటల కు ప్రారంభించి, తెల్లవారి ఆరుగంటల వరకూ సాగి తూవు చెరువు కట్టకు చేరుకొని ఈ ఉత్సవాన్ని ముగిస్తారు.

### సిరిమాను ఉత్సవం

విజయనగరంలో దసరా సమయంలో గజపతుల ఆడపడుచైన పైడి తల్లి'కి పూజలు చేస్తారు'. ఈ దేవికి దసరా వెళ్ళిన తరువాత మొదటి మంగళవారం నాడు జాతర జరు పుతారు. ఈ ఉత్సవంలో భాగంగా పూజారిని సిరిమాను ఎక్కించి అమ్మవారి గుడి ఉన్న మూడు లాంతర్ల సెంటర్ నుండి కోట వరకు మూడు సార్లు ఊరేగిస్తారు. అడవిలో నుండి ఒక నిటారైన చెట్టును నరికి తీసుకు వచ్చి మొదలు భాగాన్ని లాగుడు బండికి కట్టి చివరి భాగంలో ఊయలకట్టి అందులో పూజారిని కూర్చో పెట్టి ఊరేగింపుగా కోటకు తీసుకు వస్తారు. అక్కడ గజపతులు అమ్మవారికి లాంఛనాలు ఇచ్చి పూజిస్తారు.

### రాళ్ళయుద్ధం

కర్నూలు జిల్లాలోని వీపనగండ్లలో దసరా లో రాళ్ళ యుద్ధం చేసుకుంటారు. ఆ రోజున సాయం వేళలో ప్రజలు కాలువ ఒడ్డున కాలువకు అటూఇటూ చేర కంకర రాళ్ళను గుట్టగా పోసుకుని ఒకవైపు రామసేన ఒక వైపు రావణ సేనగా ఊహించి రాళ్ళను విసురుతూ యుద్ధం చేసుకుంటారు. ఇది అధర్మంపై ధర్మం యుద్ధంచే పుజయం చేసినట్లు భావిస్తారు. ఎంత ఎక్కువగా దెబ్బలు జరిగితే అంత ఎక్కుగా ఉత్సవం జరిగినట్లు విశ్వశిస్తారు.

### శక్తి పటాల ఊరేగింపు..

కృష్ణా జిల్లాలో ఉన్న రేవుపట్టణం బందరులో దసరా సంద ర్భంలో శక్తి పటాల ఊరేగింపు నిర్వహిస్తారు. దాదాపు నూరు సంవత్సరాల క్రితం కలకత్తా నుండి బొందిలీలకు చెందిన సైనికుడు మచిలీపట్నం ఈడేపల్లిలో కాళీమాత ప్రతి ష్ట చేసాడు. అప్పటి నుండి దసరా సమయంలో శక్తి ఆల యం నుండి శక్తి పటాన్ని పట్టుకుని పురవీధులలో ఊరేగింపుగా తీకుసుకు రావడం ప్రారంభం అయింది. తొమ్మిది రోజులు ప్రభలలో ఇలా అన్ని వీధులలోని ఇంటింటికీ తిరు గుతారు. వారి వారి ఇంటికి వచ్చినపుడు వారి మొక్కుబడులు తీర్చుకుంటారు. చివరిరోజు న కోనేరు సెంటరుకు తీసుకొచ్చి జమ్మి కొట్టడంతో ఉత్సవం ముగుస్తుంది.


### కళారాల ఊరేగింపు

దసరా సమయంలో ప్రకాశం జిల్లా ఒం గోలులో ఉత్సవాలలో భాగంగా కళారాలను ఊరేగిస్తారు. ఈ కళారాలను దసరా సమయానికి చక్కగా అలంకరించి సిద్ధం చేస్తారు. కళారాలంటే బృహత్తర ముఖా కృతి. ఇక్కడ కాళికాదేవికి, మహిషాసుర మర్ధినికి, నరసింహస్వామికి కళారాలున్నాయి. వీటికి ఈ తొమ్మిది రోజులు విశేషంగా పూజలు చేసి తొమ్మిది పది రోజులలో ఒక్కోరోజు కొన్ని కళారాలకు ఊరేగింపు చేస్తారు.

### మైసూరులో...

మైసూరు మహారాజు పాలన కాలం నుండి వైభవంగా దసరా ఉత్సవాలను జరపటం ఆనవాయితీ. మహారాజు వారి కులదైవం అయిన చాముండేశ్వరీ దేవిని ఆరాధించి ఏనుగులపై ఊరేగింపుగా రావడం అలవాటు. ఆ సమయంలో వీధులలో కోలాహలంగా చేసే అనేక కళా ప్రదర్శనలు చూడటానికి దేశం నలుమూలల నుండి ప్రజలు వస్తుంటారు.





### కోల్‌కత్తా లో

దసరాను దుర్గాపూజ పర్వదినంగా బెంగాలీయులు జరుపు కుంటారు. సప్తమి, అష్టమి, నవమి తిథులలో దుర్గామాతకు పూజ చేసి తొమ్మిదవ రోజున కాళికా మాతను దర్శిస్తారు. ఆ రోజు కాళీమాతను లక్షలమందిని దర్శించడం విశేషం. 9 రోజులూ రాష్ట్రమంతా హరికథలు, పురాణ శ్రవణం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజున దుర్గామాతను హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. ఆరోజున నదీతీరంలో కుమారీ పూజలు చేయడం బెంగాలీల ప్రత్యేకత.

### ఒడిషాలో

ఒడిషాలోదసరాకి కటక్ కళాకారులు రూపొందించిన దుర్గామాత విగ్రహాలను వీధివీధిలో ప్రతిష్ఠిస్తారు. స్త్రీలు మానికలో వడ్లు నింపి లక్ష్మీ దేవిగా భావించి పూజలు నిర్వహిస్తారు. మార్గశిర మాసంలో కూడా ఈ చిహ్నంతో వారు లక్ష్మీదేవి ఆరాధించడం అలవాటు. దీనిని వారు మాన బాన అంటారు. చివరి రోజున 15 అడుగుల రావణ విగ్రహాన్ని బాణసంచాతో తయారుచేసి మైదానంలో కాలుస్తారు.


### గుజరాత్‌లో..

దసరా సమయంలో గుజరాతీయులు పార్వతిదేవి ఆరాధన చేస్తారు. ఇంటింటా శక్తి పూజ చేయడం గుజరాతీయుల ఆచారం. ఇంటి గోడల మీద శ్రీ చక్రాన్ని, త్రిశూలాన్ని, శక్తి ఆయుధాన్ని పసుపుతో చిత్రించి పూజిస్తారు. ఆ గుర్తుల సమీపంలో పొలం నుండి తీసుకు వచ్చిన మట్టితో వేదిక తయారు చేసి దానిపై బార్లీ, గోధుమ విత్తనాలను చల్లి దానిపై మట్టి ఉండ పెట్టి దానిని నీటితో నింపి పోకచెక్క వెండి లేక రాగి నాణెం వేస్తారు. ఆ మట్టికుండను వారు దేవిగా భావిస్తారు. దానిని వారు కుంభీ ప్రతిష్ట అంటారు. అష్టమి రోజున యజ్ఞం నిర్వహించి దశమి రోజున నిమజ్జనం చేస్తారు..

### సందడే సంతడి.

మహారాష్ట్రలో తొమ్మిది రోజుల పాటు దుర్గ పూజలు చేసి, చివరి రోజున శమీ పూజను తప్పక జరుపుకుంటారు. గ్రామ దేవతల ఆలయాలను తప్పని సరిగా సందర్శిస్తారు. తమిళనాడులో కూడా బొమ్మల కొలువు ఆచారం వుంది. రాజస్థాన్ రాష్ట్రంలోని కోటలో దసరా ఉత్సవాలు ఘనంగాజరుగుతాయి. చివరి రోజైన విజయదశమి వరకు కళాకా రులు ఎటువంటి అలసట లేకుండా నాట్యాలు, కచేరీలు, డ్యాన్సులు, ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతారు. చిన్నా రులను సైతం ఆకర్షించే ఈ పండుగ కోసం ప్రభుత్వం సెలవులు కూడా ఇస్తోంది. ఈ సారి దసరా జరిగే ప్రాంతాలు వెళ్లి ఎంజాయ్ చేయండి. భారతీయతలోని మాధుర్యాన్ని మనం మరచిపోతున్న వారసత్వాన్ని భావితరాలని అందించండి.

# సూర్య బుడత



## భువన విజయం



భువన మూడో తరగతి చదువుతుంది.మన్యం ప్రాంతంలోని అరకులోయలోని బుడితి అనే కుగ్రామంలో అమ్మానాన్నలతో కలిసి ఊరికి కొంచెం దూరంలో వాళ్ళు పొలంలో కట్టుకున్న గుడిసెలో నివాసముంటుంది.

అసలే అటవీ ప్రాంతం ఆపై పొలంలోని ఒంటరి ఇల్లు.హానిచేసే జంతువులు,పాములు,పక్షులు వచ్చి వాళ్లకు హాని చేస్తాయని,ఇంటి సంరక్షణ కోసం బీదర్ అనే కుక్కను పెంచుతుంది భువన కుటుంబం.

బీదర్ చాలా తెలివైంది,చురుకైంది,చాలా విశ్వాసం గల కుక్క అది.ఒకరోజు భువన తలిదండ్రులు కట్టెలు కోసం అడవిలోనికి వెళ్లారు.భువన ఇంటి దగ్గర బీదర్ తో ఆడుకుంటుంది.ఇంతలో ఓ నక్క ఒక కుందేలుని తరుముకుంటూ వస్తుంది.కుందేలు భయంతో భువనవాళ్ళ గుడిసెలో దూరిపోయి అటకు ఎక్కి దాక్కుంది.కుందేలు భయం చూసేసరికి భువనకి జాలి కలిగింది,ఎలాగైనా దాన్ని రక్షించాలి అని అనుకుంది.

ఇంటి బయటనుండి కుందేలు కోసం అరుస్తూ అటూఇటూ తిరుగుతున్న నక్కను వదిలేసి కుందేలుని పట్టుకోడానికే ప్రయత్నం చేస్తుంది బీదర్,నక్క నుండి తప్పించుకున్నా ఈ కుక్క వల్ల కుందేలుకి చావు తప్పేటట్లు లేదని గ్రహించి, కుక్క దృష్టిని మళ్లించడానికి భువన నక్క వైపు ఒక చిన్న రాయిని విసిరింది.నక్క గుర్రుగా చూస్తూ గట్టిగా అరుస్తూ తనవైపు రావడంతో కెవ్వున అరిచింది భువన,అంతే కుక్క బీదర్ అమాంతం ఎగిరి నక్కపైకి దూకింది,కుక్కను తప్పించుకొని నక్క అడవివైపు పరుగు పెట్టింది అయినా దాన్ని వదలకుండా బీదర్ వెంబడించింది.

హమ్మాయ్యఅని మనసులో అనుకొని అటకుకి నిచ్చెన వేసి,అటకు మీద ప్రాణభయంతో వణికిపోతున్న కుందేలుని పట్టుకొని జాగ్రత్తగా నిచ్చెన దిగి,నక్క,కుక్క వెళ్లిన వైపుకి కాకుండా వేరువైపుకి తీసుకెళ్లి,బాగా గుబురుగా ఉన్న గడ్డి మైదానంలోకి కుందేలుని వదిలేసింది.కుందేలు చెంగు చెంగున ఎగురుకుంటూ మధ్య మధ్యలో ఆగి వెనక్కి తిరిగి భువనకు థాంక్స్ చెబుతున్నట్లు రెండు చెవులూ హుషారుగా ఊపుతూ గడ్డిలోకి దూరిపోయింది.కుందేలుని రక్షించినందుకు భువన మురిసిపోయింది.

.......మీగడ వీరభద్రస్వామి 7893434721

## వేమన శతకం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచమైన నదియు గొదవుగాదు
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ! వినురవేమ!

భావం: మంచి మనసుతో చేసిన చిన్న పనియైన మంచి ఫలితాన్నిస్తుంది. పెద్ద మర్రిచెట్టుకి కూడ విత్తనము చిన్నదేకదా!

## రంగులేయండి



## దారి చూపండి




## పదాలు ఏరండి

**Words**
Jasmine
Aladdin
Abu
Rajah
Jafar
Diamond
Palace
Tiger
Monkey
Princess

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| I | O | S | E | A | A | A | L | J | I | R | H | G | A |
| E | C | A | L | A | P | L | A | E | H | I | A | A | E |
| N | H | A | O | A | N | S | A | D | A | Y | A | A | I |
| A | T | L | A | N | M | A | L | D | T | I | G | E | R |
| D | M | C | R | I | S | D | N | E | D | E | N | S | O |
| D | M | I | N | I | L | O | E | H | S | I | S | I | J |
| D | O | E | C | M | M | A | A | L | J | E | N | C | N |
| N | A | T | D | A | H | J | N | A | C | A | D | O | A |
| R | E | A | I | I | A | D | T | N | A | U | A | S | O |
| J | A | D | A | R | A | S | I | H | A | B | R | I | H |
| E | A | F | C | Y | E | R | E | R | D | A | D | P | J |
| A | E | D | A | O | P | M | O | N | K | E | Y | C | L |
| A | K | I | A | J | C | A | P | A | B | N | G | P | R |
| M | M | J | L | I | E | N | I | D | T | G | C | P | A |



# అంతా రామమయం

మిగిలితే – అదొక పుష్పకవిమానం.
కబళించే చేతులు, చేష్టలు – కబంధ హస్తాలు.
వికారంగా ఉంటే – శూర్పణఖ.
చూసిరమ్మంటే కాల్చి రావడం – హనుమ.
పెద్ద పెద్ద అడుగులు వేస్తే – అంగదుడి అంగలు.
మెలకువలేని నిద్ర – కుంభకర్ణ నిద్ర.
పెద్ద ఇల్లు – లంకంత ఇల్లు.
ఎంగిలిచేసి పెడితే – శబరి.
ఆడవారి గురించి అసలు ఆలోచనలే లేకపోతే – ఋష్యశృంగుడు.
అల్లరి మూకలకు నిలయం – కిష్కింధ కాండ.
విషమ పరీక్షలన్నీ మనకు రోజూ – అగ్ని పరీక్షలే.
పితూరీలు చెప్పేవారందరూ – మంథరలే.
యుద్ధమంటే – రామరావణ యుద్ధమే.
ఎప్పటికీ రగులుతూ ఉండేవన్నీ – రావణ కాష్టాలే !
కొడితే బుర్ర – రామకీర్తన – పాడుతుంది (ఇది విచిత్రమయిన ప్రయోగం).


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com




## 15.10.2023 నుంచి 21.10.2023 వరకు



### మేష రాశి
అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభం వ్యాపారపరమైన నూతన నిర్ణయాలు. వృత్తి పరమైన అభివృద్ధి కొరకు శ్రమ అధికము. నిర్ణయాలు కొంతవరకు బాగుంటాయి, విదేశాలలో ఉండే బంధుమిత్రుల కలయిక. విద్యార్థులకు అభివృద్ధి. దూర ప్రదేశాల్లో ఉండే మిత్రులతో దీర్ఘకాలిక చర్చలు. సామర్థ్యం బాగుంటుంది. ఆకర్షణీయంగా ఉంటారు. గుర్తింపు గౌరవం. వారం మధ్యలో స్థిరాసుల మీద పెట్టుబడి పెట్టడానికి ప్రయత్నాలు చేస్తారు మీ మాట విలువ బాగుంటుంది. పోటీలలో నెగ్గుతారు. శత్రువులపై ఆధిపత్యం. కృషి శీలత పెరుగుతుంది. ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి, అనుకోకుండా ముఖ్యమైన పనులు తాత్కాలికంగా వాయిదా.



### వృషభరాశి
కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఆదాయం బాగుంటుంది ఖర్చులు అధికమైనప్పటికీ అనుకున్న సమయానికి రావలసిన ధనము చేకూరుతుంది. సాంఘిక సంబంధాలు మెరుగు పడ˘తాయి. కృషి శీలత పెరుగుతుంది శత్రువులపై ఆధిపత్యం సంపాదిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. ముఖ్య విషయాలలో వైద్యులను సంప్రదిస్తారు. భాగస్వామ్య సంబంధాలు మెరుగుపడతాయి. సంతాన విద్యా నిమిత్తం ఖర్చులు, భాగస్వామికి గుర్తింపు గౌరవం. ముఖ్య వ్యవహారాల గురించి చర్చలు జరుగుతాయి. దూర ప్రయాణాలు చేస్తారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన ఆనందాన్నిస్తుంది. వారం మధ్యలో జ్ఞాపకశక్తి బాగుంటుంది.



### మిధున రాశి
మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది సంతాన విషయంలో నూతన నిర్ణయాలు తీసుకుంటారు. దూర ప్రాంతాల నుంచి ప్రత్యేక ఆహ్వానాలు అందుకుంటారు, గృహసంబంధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆభరణాల కొనుగోలుకే ఆసక్తి చూపిస్తారు. ఆకర్షణీయంగా సౌమ్యంగా మాట్లాడి అనుకున్న పనులు సాధిస్తారు. ఉపాసన బలం పెంచుకొని ప్రయత్నాలు చేస్తారు. ఆత్మీయుల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి. చిన్ననాటి మిత్రులను కలుస్తారు విందు వినోదాలు పాల్గొంటారు, ముఖ్యమైన సమావేశాలకు హాజరవుతారు.



### కర్కాటక రాశి
పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో సాంఘిక వ్యవహారాలలో, సామాజిక సంబంధాలలో వీలైనంత నిదానం అవసరం. స్థిరాస్తుల విషయంలో నూతన పెట్టుబడుల కొరకు చేయి ప్రయత్నాలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చడానికి సమయం పడుతుంది.నూతన విషయాలు తెలుసుకుంటారు, సమయానికి ఆహార స్వీకరణ ఉంటుంది. వాహన కొనుగోలు విషయంలో సోదరుని సంప్రదిస్తారు. విద్యార్థులు విద్య పైన శ్రద్ధ చూపిస్తారు. మీ చుట్టూ, వృత్తి పరంగా వాతావరణం కొంతవరకు అనుకూలంగా ఉంటుంది. సంతానముతో అభిప్రాయ భేదములు రాకుండా సమన్వయంతో ముందుకు వెళ్లాలి., జర్నలిజం రంగంలో ప్రతిభకు తగిన గుర్తింపు



### సింహ రాశి
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో ప్రయాణాలు చేస్తారు. నూతన వృత్తి కొరకు చర్చలు సాగుతాయి ఇంటర్వ్యూలో పాల్గొంటారు. మిత్రులు సహకరిస్తారు. ధైర్యంగా పరాక్రమంగా నిర్ణయాలు తీసుకుంటారు. కమ్యూనికేషన్ బాగుంటుంది మనసు ప్రశాంతంగా ఉంటుంది. కొత్త విషయాలు నేర్చుకుంటారు. వ్యవసాయ అంశముల గురించి ఆలోచిస్తారు. స్త్రీల తో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించాలి. బంధువుల నుంచి ఆహ్వానం దుకుంటారు. ఖర్చులను నియంత్రించుకోవాలి. స్వగ్రామ సందర్శన మీద ఆసక్తి కలుగుతుంది. ఆధ్యాత్మికపరమైన ఆలోచనలు విశేషంగా చేస్తారు. వారం మధ్యలో విమర్శలకు అవకాశం ఉంది.



### కన్యా రాశి
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంఆదాయ విషయాల్లో సంతృప్తిగా ఉన్నప్పటికీ, మాట నిలుపుకునే విషయాలు, ఆకస్మిక ఖర్చులు, రావలసిన ధనం సమయానికి అందవలసిన అంశాలు ఆలస్యం.సంతానము వ్యక్తిగత అంశాలు లోను మరియు అభివృద్ధి కరంగా ముందుకు వెళుతుంది. మీ పిల్లల విజయాలు మీకు కొంతవరకు ఆనందాన్నిస్తాయి. వారం మధ్యలో కమ్యూనికేషన్ బాగుంటుంది. మిత్రులకు అవసరానికి మీరు సహకరిస్తారు. భాగస్వామికి నూతన అవకాశాలు. రుణములు తీసుకున్న వారుచెల్లిస్తారు. ఆరోగ్యంబాగుంటుంది. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం వల్ల ఇతరులతో అపార్థాలకు అవకాశం ఉంది.



### తులారాశి
చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారము ప్రారంభములో గుర్తింపు గౌరవం పెరుగుతాయ్. మనసు ఉల్లాసంగా ఉంటుంది. తల్లి తండ్రుల ప్రోత్సాహం తో నూతన నిర్ణయాలు. పోటీలలో నెగ్గుతారు. ప్రయాణాలు చేస్తారు. శారీరక శ్రద్ధ సామర్థ్యము పెంచుకుంటారు. సాంఘిక సంబంధాలు మిత్రుల కలయిక ఆనందాన్నిస్తుంది వారము మధ్యలో భాగస్వామి ఆరోగ్యముపై శ్రద్ధ, జాయింట్ వెంచర్స్ లో జాగ్రత్త అవసరము. నిర్ణయాలు, జ్ఞాపకశక్తి, ఉపాసన, దేవాలయ సందర్శనలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు దూర ప్రయాణాలు. కోపము పెరుగుతుంది. ఉద్వేగాలకి గురివుతారు. మాటలవల్ల ఇబ్బంది అపార్థములు రాకుండా చూసుకోవాలి.



### వృశ్చిక రాశి
విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారము ప్రారంభములో ఆధ్యాత్మిక సందర్శన క్షై ఆకస్మిక ధనాన్ని వెచ్చిస్తారు. సోదరి సమానులని కలిసి వారి సలహాలు దీవెనలు తీసుకుంటారు ఇష్టమైన వస్తువుల కొరకు, ఆత్మీయ వ్యక్తుల కొరకు ఖర్చులు అధికము. అవి సంతృప్తిని ఇస్తాయి. కళాత్మకమైన రచనలు, కొత్త ప్రదేశములు ఆనందాన్నిస్తాయి సంతానం విద్యాపరముగా ముందుకు వెడతారు. వారి పై ప్రత్యేక శ్రద్ధ. వారము మధ్యలో.ఉద్వేగములను అదుపు చేసుకోవాలి. సంతానముతో కుటుంబ సభ్యులతో వాగ్వాదములకి దూరము ఉండాలి. ఉపాసన తగ్గుతుంది. విద్యార్థులకి విద్యపై ఆసక్తి పెంచుకోవాలి వారంతములో. పోటీలలో నెగ్గే ప్రయత్నాలు అధికము



### ధనస్సు రాశి
మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1వ పాదము

వారము ప్రారంభము ఆర్థికముగా, ఉల్లాసముగా ఇష్టమైన కొత్త వస్తువులు కొంటారు. కొత్త సంగతులు తెలుస్తాయి. ధైర్యము పరాక్రమము బాగుంటాయి. బంధువులను కలుస్తారు. ఆశించిన వార్తలతో ఆనందము గా విద్యార్థులకి బాగుంటుంది. కమ్యూనికేషన్, జర్నలిజం రంగాల్లో గుర్తింపు. వారము మధ్యలోగృహ వాతావరణము కొంత చికాకులు, భూమి, స్థిరాస్తి సంబంధ అంశాలలో ఇబ్బందులు. ఇంటి సంబంధ పాత రిపేరులు చేయిస్తారు తల్లి గారితో, తోబుట్టువులతో అభిప్రాయభేదములు లేకుండా చూసుకువాలి. వారంతములో సంతానము విద్య అభివృద్ధి పరమైన అంశాలకి, నూతన పథకములకి ఆలోచనా చేస్తారు.



### మకర రాశి
ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో. వృత్తిపరంగా దూర ప్రదేశాలకు నూతన ప్రయత్నాలు చేస్తారు, గృహ వాహన కొనుగోలు అంశముల పట్ల గట్టిగా కృషి చేస్తారు. స్వగ్రామ ప్రయాణం కొరకు చర్చలు. భాగస్వామ్య అంశముల పట్ల తగు జాగ్రత్తలతో ముందుకు వెళ్లాలి. ఆత్మీయ బంధువుల రాక, సందడి, ఉత్సాహంగా ఉంటారు ఖర్చులధికం. శ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి అలంకరణ శ్రద్ధ పెరుగుతుంది. విద్యార్థులకు హాస్టల్ కొర కు ప్రయత్నాలు చేస్తారు. వారం మధ్యలో. ఆర్థిక అంశాలు అనుకూలంగా ఉంటాయి. ఎదురుచూస్తున్న వృత్తిపరమైన వార్త, దూర ప్రదేశాలకు ఆహ్వానం, మిత్రుల కలయిక,



### కుంభ రాశి
ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోతండ్రి ఆరోగ్యం పైన శ్రద్ధ. ఆధ్యాత్మిక స్థల సందర్శన. ఖర్చులు అధికంగా ఉంటాయి. విందు వినోదాల్లో పాల్గొంటారు. దూర ప్రయాణాలు విదేశాల్లో ఉండే వ్యక్తులతో చర్చలు. విద్యార్థులు ఉన్నత విద్య కొరకే చేయు ప్రయత్నాలు, రావలసిన రుణములను అందుకుంటారు. చమత్కారంగా వింతగా విద్యారంగా మాట్లాడుతూ అందరినీ ఆకర్షించుకుంటారు గుర్తింపు గౌరవం పొందుతారు. విశ్రాంతి కొరకు రిసార్ట్స్ మొదలైన ప్రదేశాలకు ప్రణాళికలు వేసుకుంటారు., శ్రమకి తగిన ఫలితాన్ని పొందుతారు. జాయింట్ వ్యాపారాలని విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తారు వారం మధ్యలో.భాగస్వామి విభేదాలు రాకుండా జాగ్రత్త



### మీనరాశి
పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ముఖ్యమైన పనులలో, ఆదాయములో, ఆరోగ్య అంశములలో కొంత ఆటంకాలు, ప్రయాణం తాత్కాలికంగా వాయిదా పడతాయి. వాగ్దానాలు సమయానికి నిర్వర్తించడంలో కొంత ఆలస్యాలు .వివాహ అంశములపై చర్చలు. ఆహార విషయంలో ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. బంధువులతో, ఆత్మీయ వ్యక్తుల విమర్శలకు గురికాకుండా మంచిగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి. భాగస్వామితో అపార్థములు రాకుండా వ్యవహరించాలి. కుటుంబ పెద్దల గురువుల సంప్రదింపులు. వారం మధ్యలో గృహ వాతావరణం ప్రశాంతత ఆశించిన స్థాయిలో లేకున్నప్పటికీ పట్టుదల

# అంతర్జాతీయంగా ఖ్యాతి చెందిన
# మైసూర్ దసరా వేడుకలు



దేశమంతటా దసరా పండుగ చేసుకుంటున్నా దసరా వేడుకలని చూసి తరించాలంటే మాత్రం మెసూర్ వెళ్లి తీరాల్సిందే. అదే మెసూర్ దసరా ప్రత్యేకత. రెతుల దసరా, మహిళా దసరా, యువ దసరా, పిల్లల దసరా... ఇలా అక్కడ ఎవరి దసరా వారిదే. ఆటల పోటీలు, పాటల పోటీలు, యూత్ ఫెస్టివళ్లు, ఎగ్జిబిషన్లు, ఫుడ్ ఫెస్టివళ్లు, ఫిలిం ఫెస్టివళ్లు... వెరసి ఊరు ఊరంతా తిరునాళ్లే. అందుకే ఆ పది రోజుల పండుగకి రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలెపోతాయి. మెసూర్ దసరా పండుగని కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా జరువుతుంది. ఆ వేడుకల్ని తిలకించడానికి, వాటిలో భాగమె పోవడానికి దేశం నలుమూలల నుంచే కాదు, విదేశాల నుంచి కూడా పర్యాటకులు మెసూర్లో వాలిపోతారు. ఎప్పుడో రాజుల కాలంలో మొదలెన ఈ దసరా సంబరాల నాలుగు శతాబ్ధాలుగా జరుతునే ఉన్నాయి. ఆ నాటి సంప్రదాయాన్ని, వెభవాన్ని ఓవెవు కొనసాగిస్తూనే మరోవెపు ఆధునికత ఉట్టిపడే సంబరాలకి వేదికెన మైసూర్‌దసరా.

## నాలుగు శతాబ్ధాలుగా

నాలుగు శతాబ్దాలుగా  దసరా వేడుకల్ని అంగరంగ వెభవంగా నిర్వహిస్తుంది కర్ణాటక ప్రభుత్వం. విజయనగర రాజుల కాలంలో కూడా దసరా ఉత్సవాలు వెభవంగా జరిగేవని చరిత్ర చెబుతుంది. విజయనగర సామ్రాజ్య పతనానంతరం ఒడయార్లు శ్రీరంగ పట్టణాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలిం చారు. ఆ కాలంలోనే శ్రీరంగపట్టణంలో 1610లో దసరా వేడుకలు జరపడం ప్రారంభించారు. ఆ తర్వాత ఒడయార్లు రాజధానిని మైసూర్‌కు మార్చుకున్నారు. అప్పుటి నుండి ఇప్పటికి మైసూర్ వేదికగా ఏటా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు అప్పటి మెసూర్ మహారాజు శ్రీచామరాజ ఒడయార్ మైసూర్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారు. అయినా 1969 వరకు నిరాంటకంగా రాచరిక దసరా ఉత్సవాలు కొనసాగాయి. కానీ 1970లో అప్పటిప్రధాని ఇందిరా గాంధీ రాజులకు భరణాన్ని రద్దు చేయడంతో మెసూర్ దసరా వేడుకలు కొనసాగినా వాటి వైభవం మాత్రం తగ్గిపోయింది. అయితే 1981లో అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి ఆర్. గుండూరావ్ దసరాకు పూర్వ వెభవం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. స్వర్ణ అంబారీలో చాముండి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతి విజయదశమి రోజున ఈ అంబారీ రాజసం ఉట్టి పడేలా లక్షలాది మందికి కన్నుల పండుగ చేస్తూ మెసూర్ రాచనగరి ప్రధాన వీధులగుండా సాగుతుంది. ఈ ఉత్సవాల్లో గజరాజు లపై జంబూ సవారీయే కీలక ఘట్టం. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు. ఉత్సవాల వెభవాన్ని కళ్ళారా తిలకించాల్సిందేగానీ వర్ణించడం సాధ్యం కాదు.

***అందరం పండుగలు చేసుకుంటాం. కాని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఆ పండుగలు మహోత్సవంలా, కన్నుల పండుగగా జరుగుతాయి. ముంబె, హైదరాబాద్ వాసులు వినాయక చవితి ఎంత ఉల్లాసంగా చేసుకుంటారో కోల్‌కతా, మైసూర్ వాసులు దసరా పండుగని అంత ఘనంగా జరుపుకుంటారు. ఇవన్నీ ఆయా ప్రాంతాల్లో ఎప్పుడు మొదలయ్యాయో తెలియదు కాని మైసూర్ దసరాకు మాత్రం 408 ఏళ్లు. సాధారణంగా ప్రశాంతంగా ఉండే మెసూర్ నగరం దసరా సంబరాలు జరిగే పదిరోజులు మాత్రం నగరం నగరం ఉత్సవ సంరంభంతో హోరెత్తిపోతుంది.***

## సంప్రదాయాలకు ప్రతీకగా

మైసూర్ దసరా ఉత్సవాలకు చారిత్రక నేపథ్యంతోపాటు పురాణ నేపథ్యం కూడా ఉంది. నవరాత్రి వేడుకలు దుష్ట సంహార సంకేతంగా, ధర్మ విజయానికి ప్రతీకగా జరుగుతాయి. తొమ్మిది రోజులపాటు శక్తిమాతకు జరిగే పూజలే ఇక్కడ కీలకం. దుర్గ, లక్ష్మి, సరస్వతి, కాళీ, చాముండేశ్వరీ రూపాలకు ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రీరామచంద్రుడు రావణాసురుణ్ణి సంహరించిన సందర్భంగా విజయదశమిని ఆచరించినట్లు పురాణాలు చెబుతాయి. ఉత్తర భారతదేశంలో రామలీలా ఉత్సవాలు ఎంత ఖ్యాతి పొందాయో, దక్షిణాదిన విజయదశమికి అంతే ఖ్యాతి లభించింది. విజయదశమి ఆచరించి జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించడం, వాటి ఆకులను పరస్పరం పంచుకోవడం మైసూర్ సంప్రదాయాల్లో కొన్ని. నవమిఆయుధ పూజ చేస్తారు. ఆ రోజు అన్ని వృత్తుల వారు తమ తమ పనిముట్లను, వాహనాలను శుభ్రంగా కడిగి వాటికి ప్రత్యేక పూజలు జరపడం, మిఠాయిలు పంచుకోవడం ఆనవా యితీగా వస్తోంది. జైన గ్రంథాల ప్రకారం భరత చక్రవర్తి శస్త్రాగారంలో చక్రం కనిపించిన రోజు కూడా నవమే. దీంతోనే ఆయన భూమండలాన్ని జయించినట్లు పురాణ గాథలు చెబుతున్నాయి.



## ప్యాలెస్... అంబారీ

దసరా ఉత్సవాలకి మైసూర్ ప్యాలెస్సే ప్రధాన ఆకర్షణ. ఉత్సవాలు జరిగే రోజుల్లో ఇక్కడ కనిపించే హంగామా అంతా ఇంతా కాదు. ప్యాలెసును వేల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరిస్తారు. మెసూర్ మహారాజుల నివాసం అయిన ఈ ప్యాలెస్‌లోనే ఉత్సవాలకు సంబంధించిన విలువైన సరంజామాను భద్రపరుస్తారు. ప్యాలెస్‌లోని సింహాసనం పెద్ద ఆకర్షణ. ఈ సింహాసనాన్ని అంజూర చెట్ల కలపతో చేసినట్లు చెబుతారు. ఏనుగు దంతాలు, బంగారంతో సింహాసనాన్ని ఎంతో అందంగా రూపొందించారు. బంగారు స్థంభాలను ఏర్పాటు చేశారు. 1940లో ఈ సింహాసనానికి కొద్దిగా మరమ్మత్తులు నిర్వహించారు. దసరా ఉత్సవాలు జరిగే 10 రోజులు మాత్రమే ఈ బంగారు సింహాసనాన్ని తిలకించే అవకాశం ప్రజలకు కల్పిస్తారు. ఒకే చెట్టు కలపతో, 750 కిలోల బంగారు తాపడంతో చేసిన అంబారీ ఈ ఉత్సవాల్లో మరో ప్రధాన ఆకర్షణ. దీనిపైనే చాముండీ అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటికీ ఈ అంబారీ మెసూరు మహారాజుల వంశస్తుల పర్యవేక్షణలోనే పదిలంగా ఉంది.

## ఉత్సవాలవేళ దర్బార్

మహారాజుల కాలంలో ఉత్సవాలవేళ దర్బార్ కొనసాగేది. మహారాజు, ఆయన మంత్రులు కొలువుదీరి ఉండగా సభలో వివిధ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు జరిగేవి. కవితా గోష్టి జరిగేది. సాహిత్య చర్చలు ఉండేవి. మహా రాజుల అలనాటి కళాపోషణను నేటికీ దసరా ఉత్సవాల్లో కొనసాగిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి రోజూ రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశ, విదేశాలనుంచి కళాకారులు కూడా హాజరవుతుంటారు. ఈ కార్యక్రమాలు తిలకించాలంటే ప్రత్యేక టికెట్ కొనాల్సిందే.

## గజరాజుల సందడి

అంబారీ ప్రదర్శనలో పాల్గొనే ఏనుగుల బాగోగులు చూసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. నాగర హొళె అటవీ ప్రదేశంలోని ఒక గ్రామంలో ఉండే ఏనుగులు రెండు బృందాలుగా ఉత్సవాలకు హాజరవుతాయి. వీటికి సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలుకుతారు. బంగారు అంబారీని మోసుకురానున్న బలరామ, అభిమన్యు, గజేంద్ర, అర్జున, రేవతి, సరళ అనే ఏనుగులు ఒక బృందంగాను, మిగిలిన ఏనుగులు రెండో బృందంగాను వస్తాయి. ఏనుగులతోపాటు వచ్చే మావటీలకు, ఇతర సిబ్బంది కుటుంబాలకు ఉత్సవాలు ముగిసేంత వరకు ప్యాలెస్ ఆవరణలోనే విడిది ఏర్పాటు చేస్తారు.

## దసరా దివిటీల ప్రదర్శన

అంబారీ ప్రదర్శనకు ఒక రోజు ముందు జరిగే దసరా దివిటీల ప్రదర్శన కూడా కన్నుల పండువగా ఉంటుంది. ఆధునికతను జోడించి లేజర్ షోను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్టేట్ ఫెస్టివల్గా ప్రకటించాక అచ్చం మన ఢిల్లీ గణతంత్ర ఉత్సవాల్లో మాదిరిగా ఇక్కడ వివిధ శకటాల ప్రదర్శన జరుగుతుంటుంది.

(మిగతా 15వ పేజీలో)








# మైసూర్ దసరా వేడుకలు

దేశమంతటా దసరా పండుగ చేసుకుంటున్నా దసరా వేడుకలని చూసి తరించాలంటే మాత్రం మెసూర్ వెళ్లి తీరాల్సిందే. అదే మెసూర్ దసరా ప్రత్యేకత. రెతుల దసరా, మహిళా దసరా, యువ దసరా, పిల్లల దసరా... ఇలా అక్కడ ఎవరి దసరా వారిదే. ఆటల పోటీలు, పాటల పోటీలు, యూత్ ఫెస్టివళ్లు, ఎగ్జిబిషన్లు, ఫుడ్ ఫెస్టివళ్లు, ఫిలిం ఫెస్టివళ్లు... వెరసి ఊరు ఊరంతా తిరునాళ్లే. అందుకే ఆ పది రోజుల పండుగకి రెండు నెలల ముందు నుంచే ఏర్పాట్లు మొదలెపోతాయి. మెసూర్ దసరా పండుగని కర్ణాటక ప్రభుత్వం అధికారికంగా జరుపుతుంది. ఆ వేడుకల్ని తిలకించడానికి, వాటిలో భాగమె పోవడానికి దేశం నలుమూలల నుంచే కాదు, విదేశాల నుంచి కూడా పర్యాటకులు మెసూర్లో వాలిపోతారు. ఎప్పుడో రాజుల కాలంలో మొదలెన ఈ దసరా సంబరాల నాలుగు శతాబ్దాలుగా జరుతునే ఉన్నాయి. ఆ నాటి సంప్రదాయాన్ని, వెభవాన్ని ఓవెపు కొనసాగిస్తూనే మరోవెపు ఆధునికత ఉట్టిపడే సంబరాలకి వేదికెన మైసూర్దసరా.

> గణేష్ ఉత్సవాల నిర్వహణలో కనిపించే సామరస్యం మైసూర్ దసరా ఉత్సవాల్లో కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంటుంది. రాజుల కాలం నుంచి తరాలు మారి ఉత్సవాలు కొత్తరూపం సంతరించుకున్నా ఆ సందడి మాత్రం తగ్గనేలేదు. పైగా ఏటా దాని వైభవం పెరుగుతూనే ఉంది. దసరా ఉత్సవాలను ప్రజలు, ప్రభుత్వం సంయుక్తంగా కలిసి నిర్వహిం చడం అనేది బహుశా దేశంలో మరెక్కడా లేదనుకుంటాను. ఈ చరిత్రాత్మక దసరా మరిన్ని వందల వసంతాలను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలన్నదే నా ఆకాంక్ష. నాటి తరం దసరా వెభవాన్ని నేటి తరానికి చాటి చెప్పే ప్రయత్నం మరింతగా జరగాలని కోరుకుంటున్నాను."
>
> – మైసూర్ యువరాజు

## నాలుగు శతాబ్దాలుగా

నాలుగు శతాబ్దాలుగా దసరా వేడుకల్ని అంగరంగ వెభవంగా నిర్వహిస్తుంది కర్ణాటక ప్రభుత్వం. విజయనగర రాజుల కాలంలో కూడా దసరా ఉత్సవాలు వెభవంగా జరిగేవని చరిత్ర చెబుతుంది. విజయన గర సామ్రాజ్య పతనానంతరం ఒడయార్లు శ్రీరంగ పట్టణాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలిం చారు. ఆ కాలంలోనే శ్రీరంగపట్టణంలో 1610లో దసరా వేడుకలు జరపడం ప్రారంభించారు. ఆ తర్వాత ఒడ యార్లు రాజధానిని మైసూర్‌కు మార్చుకున్నారు. అప్పటి నుండి ఇప్పటికి మైసూర్ వేదికగా ఏటా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి.



1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పు డు అప్పటి మెసూర్ మహారాజు శ్రీచామరాజ ఒడ యార్ మైసూర్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారు. అయినా 1969 వరకు నిరాంటకంగా రాచ రిక దసరా ఉత్సవాలు కొనసాగాయి. కానీ 1970లో అప్పటిప్రధాని ఇందిరా గాంధీ రాజులకు భరణాన్ని రద్దు చేయడంతో మెసూర్ దసరా వేడుకలు కొనసా గినా వాటి వైభవం మాత్రం తగ్గిపోయింది. అయితే 1981లో అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి ఆర్. గుండూరావ్ దసరాకు పూర్వ వెభవం తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. స్వర్ణ అంబారీలో చాముండి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ప్రతి విజయదశమి రోజున ఈ అంబారీ రాజసం ఉట్టి పడేలా లక్షలాది మందికి కన్నుల పండుగ చేస్తూ మెసూర్ రాచనగరి ప్రధాన వీధులగుండా సాగుతుంది. ఈ ఉత్సవాల్లో గజరాజు లపై జంబూ సవారీయే కీలక ఘట్టం. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు దేశ విదేశాల నుంచి లక్షలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు. ఉత్సవాల వెభవాన్ని కళ్ళారా తిలకించాల్సిందేగానీ వర్ణించడం సాధ్యం కాదు.

## సంప్రదాయాలకు ప్రతీకగా

మైసూర్ దసరా ఉత్సవాలకు చారిత్రక నేప థ్యంతోపాటు పురాణ నేపథ్యం కూడా ఉంది. నవ రాత్రి వేడుకలు దుష్ట సంహార సంకేతంగా, ధర్మ విజయానికి ప్రతీకగా జరుగుతాయి. తొమ్మిది రోజులపాటు శక్తిమాతకు జరిగే పూజలే ఇక్కడ కీలకం. దుర్గ, లక్ష్మి, సరస్వతి, కాళీ, చాముండేశ్వరీ రూపాలకు ప్రత్యేక పూజ లు చేస్తారు. శ్రీరామచంద్రుడు రావణాసురుణ్ణి సంహరించిన సందర్భంగా విజ యదశమిని ఆచరించినట్లు పురాణాలు చెబుతాయి. ఉత్తర భారతదేశంలో రామలీలా ఉత్సవాలు ఎంత ఖ్యాతి పొందాయో, దక్షిణాదిన విజయదశమికి అం తే ఖ్యాతి లభించింది. విజయదశమి ఆచరించి జమ్మి చెట్టుకు పూజలు నిర్వ హించడం, వాటి ఆకులను పరస్పరం పంచుకోవడం మైసూర్ సంప్రదాయాల్లో కొన్ని. నవమిఆయుధ పూజ చేస్తారు. ఆ రోజు అన్ని వృత్తుల వారు తమ తమ పనిముట్లను, వాహనాలను శుభ్రంగా కడిగి వాటికి ప్రత్యేక పూజలు జరపడం, మిఠాయిలు పంచుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జైన గ్రంథాల ప్రకారం భరత చక్రవర్తి శస్త్రాగారంలో చక్రం కనిపించిన రోజు కూడా నవమే. దీంతోనే ఆయన భూమండలాన్ని జయించినట్లు పురాణ గాథలు చెబుతున్నాయి.

## ప్యాలెస్... అంబారీ



దసరా ఉత్సవాలకి మైసూర్ ప్యాలెస్సే ప్రధాన ఆకర్షణ. ఉత్సవాలు జరిగే రోజుల్లో ఇక్కడ కనిపించే హంగామా అంతా ఇంతా కాదు. ప్యాలెసును వేల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరిస్తారు. మెసూర్ మహారాజుల నివాసం అయిన ఈ ప్యాలెస్‌లోనే ఉత్సవాలకు సంబంధించిన విలువైన సరంజామాను భద్రపరుస్తారు. ప్యాలెస్‌లోని సింహాసనం పెద్ద ఆకర్షణ. ఈ సింహాసనాన్ని అంజూర చెట్ల కలపతో చేసినట్లు చెబుతారు. ఏనుగు దంతాలు, బంగారంతో సింహాసనాన్ని ఎంతో అందంగా రూపొందించారు. బంగారు స్థంభాలను ఏర్పాటు చేశారు. 1940లో ఈ సింహాసనానికి కొద్దిగా మరమ్మత్తులు నిర్వహించారు. దసరా ఉత్సవాలు జరిగే 10 రోజులు మాత్ర మే ఈ బంగారు సింహాసనాన్ని తిల కించే అవకాశం ప్రజలకు కల్పిస్తారు. ఒకే చెట్టు కలపతో, 750 కిలోల బంగారు తాపడంతో చేసిన అంబారీ ఈ ఉత్సవాల్లో మరో ప్రధాన ఆకర్షణ. దీనిపైనే చాముండీ అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటికీ ఈ అంబారీ మెసూరు మహారాజుల వంశస్తుల పర్యవేక్షణలోనే పదిలంగా ఉంది.

## ఉత్సవాలవేళ దర్బార్

మహారాజుల కాలంలో ఉత్సవాలవేళ దర్బార్ కొనసాగేది. మహారాజు, ఆయన మంత్రులు కొలువుదీరి ఉండగా సభలో వివిధ నృత్యాలు, సంగీత కార్య క్రమాలు జరిగేవి. కవితా గోష్టి జరిగేది. సాహిత్య చర్చలు ఉండేవి. మహా రాజు ల అలనాటి కళాపోషణను నేటికీ దసరా ఉత్సవాల్లో కొనసాగిస్తున్నారు. నవ రాత్రి ఉత్సవాల్లో ప్రతి రోజూ రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు దేశ, విదేశాలనుంచి కళాకారు లు కూడా హాజరవుతుంటారు. ఈ కార్యక్రమాలు తిలకించాలంటే ప్రత్యేక టికెట్ కొనాల్సిందే.

## గజరాజుల సందడి

అంబారీ ప్రదర్శనలో పాల్గొనే ఏనుగుల బాగోగులు చూసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. నాగర హొళె అటవీ ప్రదేశంలోని ఒక గ్రామంలో ఉండే ఏనుగులు రెండు బృందాలుగా ఉత్సవా లకు హాజరవుతాయి. వీటికి సంప్రదా య రీతిలో మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలుకుతారు. బంగారు అంబారీని మోసుకురానున్న బలరామ, అభిమన్యు, గజేంద్ర, అర్జున, రేవతి, సరళ అనే ఏనుగులు ఒక బృందంగాను, మిగిలిన ఏనుగులు రెండో బృందంగాను వస్తాయి. ఏనుగులతోపాటు వచ్చే మావటీ లకు, ఇతర సిబ్బంది కుటుంబాలకు ఉత్సవా లు ముగిసేంత వరకు ప్యాలెస్ ఆవరణలోనే విడిది ఏర్పాటు చేస్తారు.

## దసరా దివిటీల ప్రదర్శన

అంబారీ ప్రదర్శనకు ఒక రోజు ముందు జరిగే దసరా దివిటీల ప్రదర్శన కూడా కన్నుల పండువగా ఉంటుంది. ఆధునికతను జోడించి లేజర్ షోను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్టేట్ ఫెస్టివల్గా ప్రకటించాక అచ్చం మన ఢిల్లీ గణతంత్ర ఉత్సవాల్లో మాదిరిగా ఇక్కడ వివిధ శకటాల ప్రదర్శన జరుగుతుంటుంది.

(మిగతా 15వ పేజీలో)

(14వ పేజీ తరువాయి)

ఇందులో వివిధ జిల్లాలు, శాఖల అభివృద్ధిని ప్రదర్శించడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్సవాలను మైసూర్ ప్రజలు వారసత్వ సంపదగా భావిస్తుంటారు. అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు. ప్రతి ఇంట్లోనూ దసరా వైభవం కనిపి స్తుంటుంది. బొమ్మల పండుగ రోజు జరిగే సంబరాలు, కుల మతాలకు అతీతం గా ప్రజలను అలరిస్తుంటాయి.

## తలపాగాతో ఆహ్వానం

మహారాజుల హయాంలో దివాన్, పండితులు కలిసి వెళ్లి తలపాగా, పండ్లు, కానుకలు సమర్పించి మహారాజును దసరా ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించేవారు. ఇదే సంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. ఉత్సవాలకు మొదటి ఆహ్వానం మెసూరు మహారాజు కుటుంబీకులకు అందుతుంది. ఆపై ముఖ్యమంత్రిని, జిల్లా అధికారులను ఇదే రీతిలో తలపాగాతో సత్కరించి సంప్ర దాయ బద్ధంగా ఆహ్వానిస్తారు. దసరా ఉత్సవాల వెభవం కారణంగానే మైసూర్ శెలి తలపాగాకి కూడా ఎక్కడలేని ప్రాచుర్యం వచ్చింది. పండితులను మైసూరు తలపాగాతో అప్పట్లో మహారాజులు సత్కరించేవారు. కన్నడ నాట నేడు జరిగే ప్రతి సన్మానంలోనూ మైసూరు తలపాగా తప్పనిసరిగా ఉండాల్సిందే.



## పూజలతో ఉత్సవ ఆరంభం

మెసూర్ దసరా ఉత్సవాలు చాముండేశ్వరి దేవి పూజలతో లాంఛనంగా ప్రారంభ మవుతాయి. యేటా ఒక్కో ప్రముఖుడిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఇక్కడ ఆనవాయితీ. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుతూ ముఖ్యమంత్రి చాముండేశ్వరి దేవికి పూజలు

– సేకరణ : తన్మయ్ శ్రీవల్లి



నందితా శ్వేత